హైదరాబాదు ఎడిషన్
ఉదయం
హైదరాబాదు
గురువారం
20—3—1980
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD. 231
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం : 66
సంచిక : 345
పుటలు : 6
వెల : 30 పైసలు

సముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీ వార్తలతో వెలువడుతున్నది.
తప్పక చదవండి!

అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు ఆంధ్రలో కూడా కొన్ని స్థలాల ఎంపిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 19.

ఉత్తర, పశ్చిమ, దక్షిణ, విద్యుత్ మండలాలలో అణు విద్యుత్ కర్మాగారాలను ఏర్పాటుచేయడానికి అనువైన స్థలాలను ఎంపిక చేయడానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన స్థలాల ఎంపిక సంఘం నివేదికను పరిశీలించినట్లు ఆ కమిటీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ పి. రాజగోపాల్ నాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలారు.

అణు విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు సంఘం సూచించిన స్థలాలలో ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని స్థలాలు కూడా ఉన్నాయి అమె చెపారు.

మంకి ప్రశ్నలు సమాధానమినూ అమె 1980—81 ల సంవత్సరానికి సంబంధించిన రాష్ట్రాల వారీగా ప్రణాళికలను ఖరారు చేయడానికి అధికార స్థాయిల రాష్ట్రాలతో చర్చలు పూర్తయినట్లు తెలారు. ఆంధ్రప్రదేశ్: ప్రణాళిక నిమిత్తం రు.— 173. 20 కోటు కేంద్ర సహాయం కేటాయించబడినట్లు ప్రధాని తెలారు. ఆంధ్రప్రదేశ్‌లో తలసరి ఆదాయం జాతీయ సగటు కన్నా తక్కువగా ఉన్నట్లు అమె ఎం ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

రైతులు పత్తిని బగా తక్కువధరలకు అమ్ముకుంటున్నట్లు తమ మంత్రిత్వశాఖకు ఎటువంటి వార్త రాలేదని పరిశ్రమల శాఖ సహాయమంత్రి శ్రీ చరణ్‌జీత్ చన్నా తెలారు. అన్నిరకాల పత్తి మార్కెట్ ధరలు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలకన్నా బగా ఎక్కువగా ఉన్నట్లు ఆయన చెపారు. పత్తికొనుగోలు చేయడంవల్ల రైతులకు తగు సంటలకు న్యాయమైన ధరలు లభించాయని తెలారు.

మరొక ప్రశ్నకు సమాధానమినూ ఆయన ఆంధ్రప్రదేశ్‌లో 11 జిల్లా పరిశ్రమల కేంద్రాలు 1979 ఆఖరుకు 20,600 మందికి ఉపాధి కలించాయని చెపారు.

కష్ట—గోదావరి తీర ప్రాంతం చమురు అన్వేషణ ప్రాజెక్టు ప్రధాన కార్యాలయాన్ని రాజమండ్రి నుండి హైదరాబదుకు మారే ప్రతిపాదనేదీ లేదని పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్, రాజ్యసభలో శ్రీ వి. బి. రాజు ప్రశ్నకు సమాధానంగా తెలారు.

రాజ్యసభకు 14 నామినేషను సక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 19:

ఆంధ్రప్రదేశ్ శాసనసభ నియోజకవర్గం నుండి రాజ్యసభకు జరిగే ఆరు స్థానాలకు పోటి చేసేందుకు దాఖలు అయిన 14 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలు సక్రమంగా వున్నట్లు రిటర్నింగ్ ఆఫీసర్ శాసనసభ కార్యదర్శి శ్రీ ఇ. సదాశివరెడి బుధవారం ఉదయం ఇక్కడ ప్రకటించారు.

—:o:—

జాతీయ సదస్సు జనతా నాయకులకు రామ్ ఆహ్వానాలు

న్యూఢిల్లీ, మార్చి 19:

ఇటీవల జనతా పార్టీలో తెగతెంపులు చేసుకున్న శ్రీ జగజీవన్‌రాం అసలైన జనతా పార్టీ తమదేనని వాదిస్తున్నారు ఈ విషయంలో ఆయన గట్టి పటుదలతో ఉన్నట్లు కనిపిస్తున్నది.

మార్చి 29, 30 తేదీలలో జరిగే జాతీయ సదస్సులో పాల్గొనవలసిందిగా ఆయన తన మద్దతు దారులు, మిత్రులకు పంపిన ఆహ్వానాలను బట్టి ఈ విషయం స్పష్టమవుతున్నది. ఫాల్‌ఘర్ మైదానం మధ్యలో వున్న జనతాపార్టీ ఫ్లోర్ పైన్‌పై ఆయన ఆహ్వానాలు పంపించారు.

ఆయన అప్పుడే వెయిమంది జనతా నాయకులకు, ప్రముఖులకు ఆహ్వానాలు పంపారు. కులాలు, తరతమ భేదాలు మమాచారాన్ని వెలికితీయడానికి తమపార్టీని మరొక సాధనంగా తయారు చేయాలనుకుంటున్నామని, అందుకు ఒక కార్యక్రమాన్ని రూపొందించడానికి తమ లక్ష్యానికి సమస్యవాది సిద్ధాంతాలలో వమ్మకం ఉన్న వ్యక్తుల సదస్సును నిర్వహిస్తున్నట్లు శ్రీరాం ఆహ్వాన పత్రంలో తెలారు

అమ్మకంపన్ను వసూళ్ళ డివిజనల్ సంఘాలు త్వరలో పునర్నిర్మాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 19:

అమ్మకంపన్ను వసూళ్ళకు సంబంధించిన డివిజినల్ సంఘాలను సాధ్యమైనంత త్వరలో పునర్నిర్మిస్తామని వాణిజ్య పన్నులు అబ్కారీశాఖల పద్దుపై శాసనసభలో జరిగిన చర్చకు రస్తులు భూనాలశాఖామంత్రి శ్రీ కె. రోశయ్య తెలియజేశారు.

వాణిజ్య పన్నులు అబ్కారీశాఖ పద్దులపై సభలో జరిగిన చర్చకు బుధవారం నాడు ముఖ్యమంత్రి తరపున శ్రీ రోశయ్య సమాధానమిస్తూ అమ్మకం పన్నుపై 1979—80 లో రు. 210 కోటు 1980—81 లో రు. 231 కోటు ఆదాయం రాగలదన అంచనా వేయబడిం దన్నారు.

అమ్మకం పన్ను విధింపు పెత్తుపై యిలలో జరుగుతోందని ఇటీవల 192 రకాల వస్తువుల మీద ఏకస్థాయిలో పన్ను విధించే పద్ధతిని అవలంబించామని ఆయన చెపారు.

అమ్మకం పన్ను ఎగవేత ఉన్నమాట నిజమని మంత్రి అంటూ ఈ విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. అమ్మకం పన్ను రిటర్న్ దాఖలు చేయకుండా వాటిని పరిశీలించి వారు పన్ను ఎగవేసినట్లు తెలిస్తే వారి నుంచి పన్ను వసూలు చేసే ఆలవు జరుగుతోందన్నారు.

దొంగసారాబటిలను తనిఖీ చేసేందుకు ఒక శాసనాలు అమలు చేసే విభాగం ఏర్పాటు చేసి అందులో 9 విభాగాలుచేసి వాటి విధానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి చెపారు.

గీత పరిశ్రామికులకు గ్రూప్ ఇన్సూరెన్స్ పథకం పెట్టే విషయం ఆలోచనలో ఉన్నదని ఈ విషయాన్ని వివిధ ఇన్సూరెన్స్ సంస్థలతో సంప్రదింపులు జరుగుతున్నాయని శ్రీ రోశయ్య తెలిపారు.

గీత పరిశ్రామికుల పంటమానికి కొంత ధనాన్ని కేటాయించి ఆలోచన ఉన్నట్లు ఆయన చెపారు.

అబ్కారీశాఖపై 1979—80 లో రు. 133 కోటు 15 లక్షలు రాబడి వచ్చినట్లు 1980—81 లో 140 కోటు 40 లక్షల రూపాయలు ఆదాయం రాగలదని అంచనా వేయబడింది శ్రీ రోశయ్య పలుడించారు.

గత ఏడాదికంటె ఈ ఏడు సూటాసంగా 721 కొత్త దుకాణాలను ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.

గీత పరిశ్రామికులకు ఇస్తున్న పరితోషికం సరిపోదనీ చనిపోయిన వారికి రు. 10 వేలు వికలాంగులకు రు. 5 వేలు ఇవ్వాలని వెనుకబడిన తరగతులసభ చేసిన సిఫార్సును ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తానని మంత్రి వివరించారు.

కారాగారాల పద్దుపై జరిగిన చర్చకు ఆ శాఖామంత్రి శ్రీ నిజాంపటి సమాధానమిస్తూ కడప జిల్లాలో 400 ఎకరాల స్థలం దొరికితే బహిరంగ జైలు పెట్టగలమన్నారు.

పెంల్ విషయంలో ప్రభుత్వం ఉదారంగా ఉన్నదన్నారు.

తాము ఇటీవల అన్ని కారాగారాలను సూశామని ఆక్కడ ఖైదీలకు అవసరం సక్రమంగానే ఇస్తున్నారనీ ఖైదీలను హింసించడం లేదనీ ఆయన అన్నారు.

పోలీసు పరిపాలన పద్దుపై జరిగిన చర్చకు హోంశాఖామంత్రి శ్రీ ఎం. ఎం. హాషిం జవాబిస్తూన్నపుడు మంత్రికి ప్రతిపక్ష సభ్యులకు అనేకసార్లు వాగ్వివాదాలు జరిగాయి.

పోలీసు అధికారుల సంఖ్యను గుర్తించేందుకు ఆదేశాలు జారీచేయబడుతున్నాయనీ శ్రీ హాషిం చెపారు.

రాష్ట్రంలోని 70 తాలూకా ప్రధాన శేంద్రాలు అగ్నిమాపక శేంద్రాలు ఉన్నాయనీ మం రెండు శేంద్రాలు ఈ ఆర్థిక సంవత్సరంలో పనిచేయగలవనీ ఆయన చెపారు.

సమాజంలో చెడ వారు ఉండవచ్చునని అదేవిధంగా పోలీసుశాఖలో కూడా ఉండవచ్చునని తప్పుచేసినవారిని శిక్షించడం జరుగుతోందనీ అయితే మొత్తం పోలీసుశాఖను సమర్థించడం న్యాయంకాదనీ శ్రీ హాషిం అన్నారు.

ప్రతిపక్షాలవారి కీత తీర్మానాలు వీగిపోయాయి. సభ పద్దులను ఆమోదించింది.

పాంతీయాభివృద్ధి మండలుల కొనసాగింపు: మంత్రి ఆశాభావం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 19:

ప్రణాళికా లోపం పునర్నిర్మాణం జరిగాక రాష్ట్రంలోని మూడు ప్రాంతీయ ప్రణాళిక అభివృద్ధి మండలులు కొనసాగాలా లేదా అన్న అంశంపై నిర్ణయం జరుగగలదని ఆర్థికమంత్రి శ్రీ జి. రాజారామ్ బుధవారం ఉదయం శాసనసభలో ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో అనేక ఉపప్రశ్నలకు మంత్రి జవాబిస్తూ ఆరుసూత్రాల పథకం ఉండాలా లేదా అన్న విషయం ప్రణాళికాసంఘం నిర్ణయించగలదని ప్రధానమంత్రి చెపారని అన్నారు. 6 సూత్రాల పథకం కొనసాగింపు గురించి ప్రధానమంత్రి తాము రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి ఒక పర్యాయం చెప్పడం జరిగిందని శ్రీ రాజారామ్ వివరించారు.

శ్రీయుతులు కొరగాల సత్యనారాయణ ఎస్. రాఘవరెడి (మార్క్సిస్టు) పూల సుబ్బయ్య, కె. గోవిందరావు (కమూనా) అడిగిన ప్రధాన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఆరు సూత్రాల పథకంకింద 1979—80 సంవత్సరానికి శేంద్ర ప్రభుత్వం నిధులుమంజూరు చేయలేదని అన్నారు.

6 వ ప్రణాళికా కాలంలో ఆరు సూత్రాల పథకంకింద రూ. 200 కోట్లు అదనపు శేంద్ర సహాయం కావాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం మాజీ ప్రధాని శ్రీ మురారి దెశాయ్, ఇందిరకటి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షునికి లేఖలు వ్రాసినట్లు శ్రీ రాజారామ్ తెల్పారు.

ఆరు సూత్రాల పథకం అనేది ఒకప్పటి శేంయింపేగాని ఎల్లప్పుడూ కొనసాగే శేంద్ర సహాయ పథకం కాదని ప్రణాళికా సంఘం అభిప్రాయపడినట్లు శ్రీ రాజారామ్ పేర్కొన్నారు.

5 వ ప్రణాళికా కాలంలో ఆ పథకం కింద మంజూరు చేసిన విధంగానే ఈసారి కూడా రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు గాను ప్రత్యేక సహాయం ఎంజూరుచేసే నిమిత్తం పై విషయాన్ని పరిశీలించవలసిందిగా కోరుతూ ముఖ్యమంత్రి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి మరో ఉత్తరం వ్రాశారని శ్రీ రాజారామ్ వెల్లడించారు.

ప్రాంతీయ ప్రణాళికా అభివృద్ధి మండలులు లేకుండా అధ్యక్షులు ఎలా కొనసాగుతున్నారని పలువురు సభ్యులు ప్రశ్నలవర్షం కురిపించారు.

[illegible] రాలని శ్రీ ఎస్. రాఘవరెడి (మార్క్సిస్టు)

(రేపు పేజీ చూడుడు)

ఆంధ్రపత్రిక
శ్రీ రౌద్రి నామ సంవత్సరాది సంచిక
వెలువడినది
శ్రీయుతులు వజ్ఝల కాళిదాసు, డా. బి. ఆర్. కె. రావు, బ్రహ్మానంద, మాదిరాజు రంగారావు, పులికంటి కృష్ణారెడ్డి, సుందరేశ్వరరావు, ఇచ్ఛాపురపు రామచంద్రం, వి.వి.ఎల్. నరసింహారావు, బులుసు వెంకటేశ్వర్లు, బులుసు వేంకట రమణయ్య, సోమసుందర్, నిఖిలేశ్వర్, సాంధ్యశ్రీ, వసంతరావు వేంకటరావు, డా. బొడ్డువల్లి పురుషోత్తం, కుమారి గోళ్ళమూడి లలిత, శ్రీమతి ఆర్. వసుంధరాదేవి, మొదలగువారి రచనలు.
ముఖచిత్ర రచన: కొండవల్లి శేషగిరిరావు
రౌద్రి నామ సంవత్సర పంచాంగముతో సహా
వెల రు. 3-00
రిజిస్టర్డు బుక్ పోస్టులో రు. 5-50
మేనేజరు,
విజయవాడ-2. ఆంధ్రపత్రిక.

అర్థుల నిరాహారదీక్ష

న్యూఢిల్లీ, మార్చి 19

శేంద్ర ప్రభుత్వం తమ కోర్కెలను తీర్చని పక్షంలో ఈనెల 21వ తేదీన ఉప సమాన్య సభ్యులిదరు నిరవధిక నిరాహార దీక్షను ప్రారంభిస్తారని ఆంధ్రుల జాతీయ సమాన్య ప్రకటించింది

లోక్‌దళ్ నాయకుల విభేదాలు పరిష్కారం

న్యూఢిల్లీ, మార్చి 19

లోక్‌దల్ అగ్రనాయకుల మధ్య తలెత్తిన విభేదాలను పరిష్కరించే ప్రయత్నాలు సవలమైనటు కనుగొనబడుతున్నది. శ్రీ చరణ్‌సింగ్ అనుయాయులు, శ్రీ రాజనారాయన్ అనుయాయులు విభేదాలు తొలగి పాయినటు చెబుతున్నారు.

శ్రీయుతులు నుధూ లిమాయే, రబి రాయ్, బనారసీదాస్, బి జా పట్నాయక్‌లతో కూడిన లోక్‌దల్ నాయకుల బందం నేటి ఉదయం శ్రీ చరణ్ సింగ్‌ను కలుసుకున్నది. వారు ఆయనను సంప్రదించి మార్చి 21వ తేదీన ఏర్పాటు చేయబడిన పార్టీ సమావేశం కార్యక్రమం పార్లమెంటరీ పార్టీ సమావేశాన్ని రద్దు చేయించారు.

అయితే తాను ఇప్పటికీ పార్లమెంటు బరు అధ్యక్షునిగా కొనసాగుతున్నటు శ్రీ రాజనారాయన్ నేడు లక్నోలో చెపారు. శ్రీ చరణ్‌సింగ్ లేఖకు శ్రీ రాజనారాయన జవాబు ఇచ్చాక విభేదాలు పరిష్కరించబడినటు శ్రీ చరణ్‌సింగ్‌ను కలుసుకున్న నాయకుల బందంలోని ఒకరు తెలారు.

తన ఆమోదం లేకుండా ఎవరికీపార్టీ టిక్కెటు కేటాయించడానికి వీలేదని శ్రీ రాజనారాయన్ విలేకరులతో మాటాడుతూ తెలారు.

పార్లమెంటరీ బర్డు సభ్యుల జాబితాలనూదించే శ్రీ మధూ లిమాయేమాత్రం ఉపసంహరించ గలరని ఆయన చెపారు.

విద్యార్థులనుండి తలా రూపాయి వసూలు: అధికారులతో చర్చలకు మంత్రి సంసిద్ధత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబదు, మార్చి 19

పాటశాలల ప్రతి విద్యార్థి నుండిఒక్కొక్క రూపాయి చొప్పున వసూలు చేయడంలో ఇబ్బంది ఏమైనా ఉంటే, విద్యాశాఖ, శిశు సంక్షేమ శాఖ అధికారులతో చర్చించి పరిష్కరించ గలమని విద్యాశాఖ మంత్రి శ్రీ భవనం వెంకట్రాం శాసన సభలో హామీ ఇచారు.

బుధవారం సాయంత్రం శాసన సభలో మహిళా, శిశు సంక్షేమ, యాంత్రిక శాఖ పద్దులకు అశాఖామంత్రి శ్రీమతి రోడా మిస్త్రీ సమాధానం ఇచిన వందర్భంలో జనతాపార్టీ ఉప నాయకుడు శ్రీ ఎం. వెంకయ్య నాయుడు పాటశాలల ప్రతి విద్యార్థి నుండి ఒక్కొక్క రూపాయివసూలు చేస్తున్న విషయాన్ని మంత్రి దష్టికి తీసుకు వచి దానిని నిలుపు చేయాలన్నారు.

ఆ విషయం ప్రభుత్వాని తెలుసనీ ప్రతి మిసర్‌కు ఒకొకరా విద్యార్థి నుండి ఒక రూపాయి వసూలు చేస్తున్నారని శ్రీమతి రోడామిస్త్రీ అన్నారు. ఈసొమ్మను బలవంతపెట్టి ఇరు చేయదలిచామని, ఆమె అన్నారు.

ఇంత వరకు ఎంత సొమ్ము వసూలు చేశారని జనతాపార్టీ నాయకుడు శ్రీ ఎస్. జైపాల్ రెడి అడిగారు.

శ్రీమతి రోడామిస్త్రీ రు. 97 వేలు వసూలు చేసినటు తమ పద్దులో పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించగా అనేక మంది ప్రతి పక్ష సభ్యులు మంత్రి సమాధానానికి తస్తి పడక అనేక ప్రశ్నలు అడిగారు.

ఈదశలో విద్యామంత్రి శ్రీ భవనం వెంకట్రాం కుంగ జేసుకుని, ప్రతి విద్యార్థి నుండి ఒక రూపాయివంతున వసూలు చేసి, ఎచిన సొమ్ముల 80శాతం బలహీన వర్గాలవారికి మిగతా 20 శాతంస్కాలరు, గైడకు కేటాయించాలని ఉదేశంఉన్నటు తమకు జ్ఞాపకమన్నారు.

అంతకుముందు మంత్రి శ్రీమతి రోడా మిస్త్రీ తమ సమాధానంలో హైదరాబద్ లని చార్మినార్ విద్యుత్ డిపోలో అవసరేందుకు రు. 6 లక్షలు వ్యయం కాగలదనీ, దానిని ప్రభుత్వం ఇచేందుకు అంగీకరించిందని చెపారు.

ప్రతి జిల్లా ప్రధాన శేంద్రంలో బాల భవనాలను కొది నెలలో ప్రారంభించ గలమన్నారు.

జంట నగరాలలో బాల భికకులు బాలలచే పనులు చేయించే విషయమై ఒక సంఘం పర్వే జరిపిందనీ, ఆసంఘం నివేదిక కొదింజాల రాగలదని ఆమె తెలియ జేశారు.

వెనుకబడిన తరగతుల శాఖ పద్దుపై చర్చకు ఆశాఖామంత్రి శ్రీ జి. శ్రీరాములు నాయుడు సమాధానం చెబుతూ, వెనుకబడిన తరగతులకు ఇచిన రిజర్వేషనను అమలును ఉల్లంఘించే వారిపై క్రమ శిక్షణా చర్య తీసుకునేందుకు ఆదేశాలు ఉన్నాయనీ, వాటిని అమలు పరచడానికి ప్రభుత్వం కత నిశ్చయంతో ఉందని అన్నారు.

వెనుకబడిన తరగతుల మహాసభ సుమారు 220 తీర్మానాలు చేసిందనీ, అందులో రెండు, మూడు తీర్మానాలు అమలు పరచడం జరిగిందనీ మిగిలా తీర్మానాల క్రమాను గతంగా అమలు జేస్తామనీ, ఆయన తెలిపారు.

బలహీన వర్గాలకు ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్ళ పట్ల బలహీన వర్గాలవారు ఎంతో సంతోషంగా ఉన్నారని మంత్రి అన్నారని పేర్కొన్నారు.

గిరిజన సంక్షేమం సాంఘిక సంక్షేమం స్త్రీ, శిశు సంక్షేమం, యాంత్రిక శాఖ పద్దులను ప్రతిపక్షాల కోత తీర్మానాలు వీగిపోయిన అనంతరం సభ ఆమోదించింది

జపాన్ సహాయం

న్యూఢిల్లీ మార్చి 19:

[illegible] రుణ విమోచనకుగాను రు. 9.14 కోట్లు గ్రాంటుగా ఇవ్వడానికి జపాన్ అంగీకరించింది.

ఆర్. ఎస్. ఎస్. తో జనసంఘ్ సభ్యుల సంబంధాలపై జనతాలో మరో చీలిక?

న్యూఢిల్లీ, మార్చి 19

పూర్వ జనసంగ్ సభ్యులకు ఆర్.ఎస్.ఎస్.తో కల సంబంధాలకు సంబంధించిన వివాద గ్రస్తమైన అంశం జనతాపార్టీలో మరొక చీలికను తెచి పెడుతున్నటు కనిపిస్తున్నది.

పార్టి కార్యనిర్వాహకులు శాసనసభ్యులు ఆర్. ఎస్. ఎస్. తైసందిన కార్యకలాపాలలో పాల్గొనరాదని జనతా పార్టీ శేంద్రపార్లమెంటరీ బోర్డు తిరిగి నిర్ణయించింది.

ఈ నిర్ణయం ప్రకారం పార్టీ ఏర్పాటు చేసిన అనుబంధ సంస్థలతో తమ మరే ఇతర అనుబంధ సంస్థలతో నూ సభ్యులెవరూ సంబంధం పెటు కోరాదు.

ఆర్. ఎస్. ఎస్. కు సంబంధించి జనతా పార్లమెంటరీ బోర్డు నిర్ణయం అనవసరమైనదిగానూ, పక్షపాత వైఖరితో కూడుకున్నది గానూ మాజీ జనసంగ్ ప్రముఖ నాయకులు ముగురు నేడిక్కడ ప్రకటించారు.

ఈ విషయమై భవిష్యత్తులోకూడా చరిత్రాంశం కానివ్వకుండా ఇంతటితో సమాప్తం చేయాలని వారు ముగ్గురూ పేర్కొన్నారు. శ్రీయుతులు వాజపేయి, నానాజీ దేశ్‌ముఖ్, ఎల్. కె. అద్వానీ నేడిక్కడ ఒక సంయుక్త ప్రకటనల ఈ విషయం తెలిపారు

జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ విదేశీయులతో మాటాడుతూ ఈ వ్యవహారంపై నిర్ణయం తీసుకునే హక్కు జాతీయ కార్యవర్గానికి మాత్రమే ఉన్నదని పార్టీ విభాగాలు వేటికీ అటి హక్కు లేదని తెలారు.

జనసంగ్ పేరెత్తకుండా ఆయనపార్టీ సభ్యులు ఈ సమస్యను చర్చించడానికి వీలేదని అంటున్నారంటే దానికి క్రింది పేడు కుదిరిన అంగీకారానికి వారు విరుద్ధంగా నడుచు కుంటున్నారని చెప వలసి ఉంటుందని చెపారు.

లోక్‌సభ ఎన్నికల అనంతరం ద్వంద్వ సభ్యత్వ సమస్యపై చర్చలు జరపవలసినదని లోగడ అంగీకరింప బడింది.

శ్రీ జగీవనరాంకు సన్నిహితులైన శ్రీ కష్ణకాంత్, బోరు నిర్ణయం ఉనివాదాన్ని పరిష్కరించ లేదని చెపారు.

అవసరమైనపుడు తన నిచేదికలో ఈ సమస్య లేవదీయడం జరుగుతుందని ఆయన తెలారు.

ఈ నిర్ణయం మంగళవారం రాత్రి బగా పొదు పోయాక జరిగింది. సభ్యుల అధిక సంఖ్యాకుల వోటుతో నిర్ణయం జరిగింది. జనసంఘ్ సభ్యులు మాత్రం వ్యతిరేకంగా వోటు చేశారు. ఈ నిర్ణయాన్ని జాతీయ కార్యవర్గ సమావేశం ముందుంచుతారు. ఈ సమావేశం కూడా ఈ నెల 24న జరుగుతుంది.

పోయిన వెంట పార్టీ కార్యవర్గం ఒక రాజీసూత్రాన్ని ఆమోదించింది. దీనిప్రకారం అందరూ ఒకే త్రాటివిగాద నీలిచేటు చేసేందుకు జనసంఘ్ వారి తోనూ ఇతరులతోనూ సంబంధాలు జరుపవలసిందిగా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్‌ను కోరడం జరిగింది.

పార్లమెంటరీ బోర్డు కొన్నిం జాలక్రితం సమావేశమైనపుడు శ్రీ చంద్రశేఖర్ జనసంఘ్ సభ్యులను బహిష్కరించలేక పోయామని చెపారు.

అర్. ఎస్. ఎస్.తో పూర్వపు జనసంఘ్‌వారి సంబంధాల విషయం జనతా పార్టీలో మం'పారి చీలికవచ్చే ప్రమాదాన్ని సూచిస్తోంది. జనసంఘ్‌పారు అర్. ఎస్. ఎస్.తో సంబంధాలు వదులుకోదానికి ఇష్టపడటంలేదు. కొందరైతే ఆసంస్థతో సంబంధాలు వున్నందుకు గర్విస్తున్నామని కూడా ప్రకటించారు.

నాగపూర్‌లో గురువారం నాడు ఆర్. ఎస్. ఎస్. సర్వసభ్య సమావేశం జరుగుతున్నది.

ఈ సమావేశంలో కూడా ద్వంద్వ సభ్యత్వం సమస్య ప్రస్తావనకువస్తుంది.

గతసంవత్సరం జూలైలో శ్రీ చంద్రశేఖర్ అర్. ఎస్. ఎస్ అధినేత శ్రీ దేవరస్ సాహెబ్‌దేవరస్‌ను కలుసుకుని మాట్లాడారు. కొన్ని ప్రతిపాదనలపై అంగీకారం కుదిరింది కూడాను. శ్రీ దేవరస్ ఈ విషయాన్ని సర్వప్రతినిధిసభ ముందుంచుతానని హామీఇచ్చారు.

అలాగే జనతా పార్టీలో కూడా ప్రాథమిక సభ్యుల జాతీయ సదస్సుకు మాత్రమే ఈ సమస్యను చర్చించే అధికారం వుంటుందని ఇతర ఏవిభాగానికీ ఆ అధికారం లేదని కొందరు సీనియర్ జనసంఘ్ నాయకులు అంటున్నారు.

అస్సాం హౌస్‌వద్ద నిరసన ప్రదర్శన పోలీస్ లాఠీఛార్జి

కలకత్తా, మార్చి 19

అస్సాంలోని బెంగాలీలపై జరుగుతున్న దమనకాండలకు నిరసనగా కొంత మంది కాంగ్రెసు (ఇ) కార్యకర్తలు ఇక్కడి అస్సాం—హౌస్ లోనికి ప్రవేశించి కూలండామని ప్రయత్నించగా పోలీసులు గుంపును చెదరగొట్టి లాఠీచార్జి చేసి, 22 బాష్పవాయు గోళాలను పేలారు. 25 మందిని పోలీసులు అరెస్ చేశారు. ఈ కొట్టాటలో 8 మంది పోలీసు వారికి గాయాలు తగిలాయి.

—:o:—

అత్యాచారాలు: ముఖ్యమంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 19:

బలహీనవరాలవారిపై అత్యాచారాలను అరికట్టేందుకు తీసుకోదగు చర్యల గురించి చర్చించేందుకు రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రుల సమావేశమును ఏర్పాటు చేస్తున్నట్లు రాజ్యసభలో దేశీయాంగమంత్రి శ్రీ జాయిల్‌సింగ్ చెపారు.

ఈ నెల 15 న మొరాదాబాద్ వెళ్ళిన షెడ్యూల్‌కులాలకు చెందిన వ్యవసాయ కార్మికులపై జరిగిన అత్యాచారాలను శ్రీ దిగ్విజయ్ గోస్వామి, కుంలో 8 మంది ప్రభుత్వ దషికి తెచ్చారు.

అందుకు మంత్రి శ్రీ జాయిల్‌సింగ్ సమాధానమిస్తూ, అక్కడ ముగ్గురివిషయంలో దేనీదీ ప్రభుత్వం విచారించి తెలుసుకుంటుందన్నారు. దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ వకానా అక్కడికి వెళి విచారిస్తారన్నారు.

రాజ్యసభ ఎన్నికలు: కేరళ అభ్యర్థులు

త్రివేంద్రం, మార్చి 19

రాజ్యసభ ఎన్నికలకు సంబంధించిన నామినేషన ఉప సంహరణ గడువు 21వ తేదీన తీరి పోగానే పాలక పక్షమైన మార్క్సిస్టు పక్ష ప్రజాస్వామ్య సంఘటన అభ్యర్థులు ఇద్దరు ప్రతిపక్ష యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ అభ్యర్థి ఒకరు ఎన్నికైనటు అధికార రీత్యా ప్రకటింప బడింది.

నామినేషను వేసింది వీరుమాత్రమే. వీరు శ్రీయుతులు సి. హరిదాస్, (లోక్ కాంగ్రెస్) ఒ. జె. జ పన్, (మార్క్సిస్టు) బి.సి. అబులా కోయా, (ముస్లిం లీగ్) వీరి నామినేషను సరిగా ఉన్నటు పరిశీలనా పంతరం తెల బడింది.

—:o:—

27 న రాజ్యసభ చర్చ

న్యూఢిల్లీ, మార్చి 19:

9 రాష్ట్రాలకు శేంద్ర పాలప్రదేశాలకు తొమ్మిది రాష్ట్రపతి జారీచేసిన ప్రత్యామ్నాయ ఆమోదాన్ని కోరే తీర్మానమును రాజ్యసభ నిర్ణయించింది.

ఈ నెల 27 న చర్చకు తీసుకుంటుంది. సభ కార్యక్రమాల సలహా సంఘం ఈ తీర్మానంపై చర్చకు ఒక రోజును నిర్ణయించింది.

శ్రీ వీరాంజనేయ స్వామి వ్రతము:
శ్రీరామ నవమి పూజలు మరియు బీదలకు ఉచిత వివాహములు 5 సంటల నుండి జరిపింపబడుచున్నవి
మనవిచేయునది :
యావన్మందికి తెలియజేయుదం ఏమనగా గుంటూరు (వాలర్ పేరు) తిమ్మాపురం శ్రీ వీరాంజనేయస్వామి గుడియందు శ్రీరామ నవమి పండుగ సందర్భమున ఏడు 25—3—80 తేది మంగళవారం రాత్రి 9—00 గంటలకు భజనలు, మరియు హరికథ కాలక్షేపము జరుపబడును. మరియు 26—3—80 తేది బుధవారం ఉదయం 10—00 గంటల ఎండి బీదలకు అన్నదానము. మరియు బీదలకు ఉచిత వివాహములు జరుపబడును. కావున పెండ్లిండ్లు చేసుకొనువారు తమ పేర్లను 15 రోజుల ముందుగా శ్రీ లోగోల్ పెద్ద తిమ్మప్ప గారికి తెలుపుకోవలెను. కనుక భక్తాదులందరూ ఈ కార్యక్రమములో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి వలెనని ప్రార్థన.
ఇట్లు,
భోగాల పెద్దబ్బయ్య,
ట్రస్టీలు, ఎక్జిక్యూటివ్ కంమిటీ మెంబర్, గుంటూరు.

పెండ్లి ముందు, పెండ్లి తర్వాత

సంప్రదించి నూతన శక్తి, నూతన యౌవనం పొందండి

Dr.Z.H. ROY (Govt. Regd.)

ప్రఖ్యాత స్పెషలిస్టు

ఆసియా క్లినిక్

కృష్ణా టాకీస్ వద్ద, కడప.

భారత ప్రభుత్వము

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

సికింద్రాబాద్ పట్టణ ఆర్మీ ఫిషియరిమైన పనులకు టెండర్లు జారీ చేయుటకై తగిన తరగతికి చెందిన కాంట్రాక్టరుండి తేదీ: 20—3—80 వరకు దరఖాస్తులను మాండర్ వర్క్స్, ఇంజినీర్సు, ఏయిర్ ఫోర్స్, మల్ కోర్, సికింద్రాబాద్—3 వారికి పంపించబడి వున్నవి.

1. బేగంపేట ప్రాంతం— అంచనా విలువ రు. 2 లక్షలు. ధరావత్తు రు.5,000

2. హకీంపేట ప్రాంతం — అంచనా విలువ రు. 3 లక్షలు ధరావత్తు రు6,000

ఇతర వివరాలకై తేదీ : 12—3—80 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

davp 683 (1972) 79

భారత ప్రభుత్వము

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

హైదరాబాద్ 500482.

(1) సెట్ నెంబర్ : 80/948 లేలాండ్ ట్రక్ చాసిస్ మోడల్, ALCO 3/2 WB 164, డ్రైవ్ 4×4: మీద క్యాబిన్ మరియు బాడీ ఫాబ్రికేస్ చేయుట. పరిమాణం 2 నెంబర్లు: (2) సెట్ నెంబరు 80/—949 సైమోడల్ లేలాండు చాసిస్ విథ్ ట్రక్ బాడీ పాసల్స్‌తోపాటు క్యాబిన్ మరియు స్లాట్‌టెడ్ వాటర్ ట్యాంకు ఫాబ్రికేస్ చేయుట. పరిమాణం : 2 నెంబరు. (3) సెట్ నంబరు : 80/950. సైమోడల్ లేలాండు ట్రక్ చాసిస్ విథ్ క్యాబిన్ మరియు ట్రక్‌బాడీ ఫాబ్రికేస్ చేయుట. పరిమాణం : 1 నెంబరు సైక్యాబిన్ మరియు బాడీ ఫాబ్రికేస్ చేయుటకై డిప్యూటీ డైరెక్టర్ జనరల్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సదరన్ రీజియన్, 6—3—1101 సోమాజీగూడ, హైదరాబాద్—500482 వారిచే టెండర్లు కోరబడు చున్నవి.

టెండరు షెడ్యూలు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, (ప) జియోలాజికల్ సర్వేఆఫ్ ఇండియా, ఎస్. ఆర్. 5—5—449, ముఖరంజాహి రోడ్, హైదరాబాద్—500001 వారినుండి నెలు ఒకటికి (రు. 10.) తిరిగి చెలించ బడును.) లోక్కాంగానగాని, లేదా మనియార్డరు ద్వారా గాని చెల్లించి తేదీ : 20—3—1980 నుండి 3—4—1980 వరకు ఏవని దినమున నైనా, ఆఫీసు పనివేళల యందు పొంద వచ్చును. ఇతర వివరాలకై తేదీ: 19—3—1980 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడవలెను.

davp 606(169)// 9

In the Court of Civil Judge Sr. Dn, At Amaravati

W.C.Civil Suit No. 19 of 1978

మహారాష్ట్ర సేట్ ఎంక్రిసిటీ బోర్డు, అమరావతి—ప్లయింటిఫ్.

against

యు. ఎస్. మెట్కార్—డిఫెండెంటు.

To

శ్రీ తెలిసి ప్లయింటిఫ్ మరణించిపోయిన శ్రీ శేషరావు నారాయణ స్వామి మెట్కార్ నివాసం ప్రైడ్‌పురా, కాంప్ : అమరావతి మహారాష్ట్ర సేట్ ఎంక్రిసిటీ బోర్డు లో లైన్‌మెన్‌గా పనిచేస్తూ వుండేవాడని, మరియు అతను డ్యూటీలో వుండగా చనిపోయాడని, కనుక మహారాష్ట్ర సేట్ ఎంక్రిసిటీ బోర్డు నష్టపరిహారంగా చెల్లించడానికి రు.21,600లను చనిపోయిన కె.ఎస్. మెట్కార్ యొక్క చట్టరీత్యా ఆరు లైన్ వారసులమని చెల్లించడానికి ఈకోర్టులో సమ్మతి జమచేసి వున్నట్లు మహారాష్ట్ర సేట్ ఎంక్రిసిటీ బోర్డు తమ దరఖాస్తులో పేర్కొన్నది. (1) ఉమాశంకర్ నారాయణస్వామి మెట్కార్, (2). దిగంబర్ నారాయణస్వామి మెట్కార్ తాము కైలెత్రి చనిపోయిన వానికి చట్టరీత్యా వారసులమని క్లెయిమ్ చేయు చున్నారు. కనుక వ్యక్తిగతమైన చట్టరీత్యా చనిపోయిన వ్యక్తికి వారసుడు క్లెయిము చేయు పక్షంలో తన క్లెయిమును వ్రాత పూర్వకంగా ఈ ప్రకటన తేదీ లగాయతు ఒక నెలలోగా కమిషనర్ వర్క్స్ మేన్స్ కాంపెన్సేషన్ (సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ అమరావతి (మహిళలలో దాఖలు పరచవలెను.

మీదరఖాస్తు విషయంలో కారణాలు చూపడానికి మీరు ఈకోర్టులో స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారాగాని 1980 మార్చి 28వ తేదీ ఉదయం 11.00 గంటలకు హాజరు కావలెను. అలాకాని పక్షంలో ఎక్స్‌పార్టీగా భావించబడి దరఖాస్తు విషయంలో తగు నిర్ణయం మీకు బదులుతుంది.

ఒకవేళ తెలియజేయని తేదీనకు మీరు గాని మీ న్యాయవాది కాకుండా చిరునామాను దాఖలు పర్చనట్లయితే, మీదరఖాస్తు తొలగింపు బడుతుందని కూడా ఈ నోటీసు ద్వారా తెలుపబడుచున్నది.

కోర్టు ఉత్తర్వుతో

(సం) క్లర్క్ ఆఫ్ ది కోర్టు

తేదీ 6.3.1980.

ప్రొఫెసర్ సతీష్ చంద్ర వెల్లడి

కమిషన్ ఉద్దేశాలు నెరవేరే పక్షంలోనే హైదరాబాద్ యూనివర్శిటీకి గ్రాంట్లు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, మార్చి 19: యూనివర్శిటీ గ్రాంట్ల కమిషన్ ఉద్దేశాలు నెరవేరగల పక్షంలో హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ త్వరితగతిని గ్రాంట్లు కుంజారు పరిధిలోనికి తీసుకొనిరావడానికి వీలు అవుతుందని కమిషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ సతీష్‌చంద్ర నేడు నాగార్జునసాగర్‌లో పేర్కొనడం చేశారు. ఈయూనివర్శిటీకి గ్రాంటులు కేటాయించడం కలుగ చేయవలసిందని విద్యా మంత్రి శ్రీ భవనం వెంకట్రాం ఇంతకు ముందు చేసిన అభ్యర్థనకు అతను సమాధానమిస్తూ ఆ యూనివర్శిటీ కేవలం కళాశాలలను నడుపడం వేరుకోవే కింద్ర కాదనీ, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యకు ఉత్తమ పరిపాలనా ప్రమాణాలు నిర్మించడానికి దోహదమివ్వగల అత్యున్నత పరిశోధనలకు అవకాశాలు ఉండగల పక్షంగా రూపొందినప్పుడే గ్రాంటులకు అది అర్హత పొంది ఉంటుందని అన్నారు. కాగా కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో ఈ విషయమై గత ఒకటి రెండు రోజులలో సంభాషించినప్పుడు మళ్లీ ఇంకోసారి వచ్చినప్పుడు ఉన్నత విద్యకు సంబంధించిన ఇతర అంశాలపై కూడా చర్చిస్తానని ఆయన నిశదం చేశారు.

నాగార్జున విశ్వ విద్యాలయం అవరణలో 50 లక్షల రూపాయల వ్యయంపై నిర్మించ తలపెట్టిన మూడవ ఎడ్మినిస్ట్రేటివ్ బ్లాకుకు ఆచార్య సతీష్ చంద్ర, అతిథి గృహానికి శ్రీ భవనం వెంకట్రాం ఈ ఉదయం శంకుస్థాపన చేసిన మీదట ప్రసంగిస్తూ యూనివర్శిటీ అవరణ అందమైన నాగార్జున సాగర్‌లో ప్రత్యేక నగర నగరిగలిది. తన అధ్యక్షత వహించిన శ్రీ భవనం వెంకట్రాం తన ప్రసంగంలో నాగార్జున విశ్వ విద్యాలయాన్ని బౌద్ధమత అధ్యయన కేంద్రంగా అభివృద్ధిపరచడానికి యు.జి.సి. నడుపుతుందని కూడా అవసరమన్నారు.

నెహ్రూ కెమ్మాలజికల్ యూనివర్శిటీని యు.జి.సి. గ్రాంట్ల పరిధిలోనికి తీసుకొనిరావలసిందని, అనంతపురంలోని పోస్టు గ్రాడ్యుయేట్ సెంటరును శ్రీ శ్రీనివాస రావు పేరిట రెసిడెన్షియల్ యూనివర్శిటీగా మార్చుటకు అనుమతి ఇవ్వవలసిందని, నాగార్జున, కాకతీయ విశ్వ విద్యాలయాల పరిధిని ఇప్పటివలె 20 కిలోమీటర్లకు కుదించక ప్రాంతీయ అశయాలకు అనుగుణంగా ఉత్తరించ చేయవలసిందని, ఇంకా అనేక విషయాలు గురించి సాకల్యంగా సత్వరమే చర్చించుటకు సిమ్లాలో కాని మేలో కాని తిరిగి కలవలసిందని శ్రీ సతీష్‌చంద్రను కోరారు.

శ్రీ సతీష్‌చంద్ర తన సమాధానంలో శ్రీకృష్ణదేవరాయలు విశ్వ విద్యాలయం గురించి కాని నాగార్జున, కాకతీయ విశ్వ విద్యాలయాల పరిధి పెంపు గురించి గాని ప్రస్తావించలేదు.

నాగార్జున విశ్వ విద్యాలయం విద్యార్థులు విశ్వ విద్యాలయ అవరణలో బ్రహ్మాండమైన నెరుపుకు త్రవ్వడాన్ని ఆయన పెద్దకొని విశ్వ విద్యాలయాభివృద్ధికి విద్యార్థుల అంకితమయి ఉన్నారనడానికి ఇది నిదర్శనమన్నారు. ఈ విశ్వ విద్యాలయంలో ఇటీవల వివిధ శాఖల మధ్య సర్దుబాటు మధ్య అధికారుల మధ్య అత్యుత్తమమయిన సహకారాన్ని కనిపించడం మాకు హర్షదాయకమన్నారు.

నాగార్జున విశ్వ విద్యాలయానికి రీసెర్చి ఫెలోషిప్పులను యు. జి. సి. మంజూరు చేసింది. అయితే ప్రదేశికలో ఉన్నత విద్యకు నిధులు చాలా తగ్గించడం విచారకరం.

త్వరలో పారిశ్రామిక సంబంధాల కొత్త చట్టం

న్యూఢిల్లీ, మార్చి 19: సామరస్య పూర్వకమైన పారిశ్రామిక సంబంధాలు అవసరమని ఈ సత్సంబంధాలు నెలకొల్పడానికి సంబంధించిన విధానాలను రూపొందించే సందర్భంగా యిందు ఆసక్తి కలవారిని, సంబంధం గలవారిని సంప్రదించడం జరుగుతుందని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జె. బి. పట్నాయక్ చెప్పారు.

ఈ సంప్రతింపులను, సూచనలను దృష్టిలో ఉంచుకుని కొత్త చట్టం రూపొందిస్తారు.

కార్మిక ప్రయోజనాలకు నష్టం కలగకుండా చేసి కాకుండాను ఉత్పత్తికి దోహదంచేసేదిగాను పరిశ్రమలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పడానికి వీలు కల్పించేదిగాను కొత్త చట్టం ఉండగలదని భావిస్తున్నారు.

ప్రెస్ కమిషన్ సిఫార్సులు : సవరణకు సూచనల ఆహ్వానం

న్యూఢిల్లీ, మార్చి 19: సవరించిన ప్రెస్ కమిషన్ శాసనాంశాలకు సంబంధించి పత్రికాసంపాదకులు, సంఘాలనుంచి సూచనలను ఆహ్వానిస్తున్నారు. వారి సూచనలు అందిన తర్వాత పరిశీలనాంశాలకు తుదిరూపం ఇస్తారు. ప్రెస్ కమిషన్ సభ్యులు బాధ్యతలను కూడా భర్తీ చేస్తారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖామంత్రి శ్రీ వసంత సాఠే లోక్‌సభలో ఈ విషయం తెలిపారు. ఠాకర్ వసంత కుమార్ పండిట్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానం ఇస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

ప్రభుత్వం నడపడంలో ప్రెస్ కమిషన్, చైర్మన్, ఇతర సభ్యులు 1980 జనవరి 14న రాజీనామాలు సమర్పించారని, అయితే ప్రభుత్వం వాటిని తొందరపడి ఆమోదించలేదనీ, సమగ్ర పరిశీలనాంశాలలో ప్రెస్ కమిషన్‌ను పునర్వ్యవస్థీకరించాలని 1980 జనవరి 28న కున్నంగా పరిశీలించిన మీదట వాటిని ఆమోదించినట్లు ఆయన తెలిపారు

విచారణ సంఘాల చట్టం కేంద్ర ప్రభుత్వం 1978 మే29న ప్రెస్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది ఈ కమిషన్ 1979 జూన్ 1వ తేదీన తన నివేదికను సమర్పించ వలసిఉంది కాని విచారణ జరుగవలసివల మొదటిసారి 1979 డిసెంబరు 31 వరకూ, తర్వాత 1980 మార్చి 31 వరకూ కమిషన్ కాలపరిమితిని పొడిగించారు,

—:o:—

హైదరాబాదులో 'సెన్సేషన్ 80' ఏర్పాటుచేసిన అంతర కళాశాల సాంస్కృతిక కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న రవాణా మంత్రి శ్రీ ఏ. వెంగళరెడ్డి. సాంఘిక సంక్షేమ, సమాచార శాఖల ప్రధాన కార్యదర్శి శ్రీ బి. ఎన్. రామన్ అధ్యక్షత వహించారు.

టెస్ట్ ట్యూబ్ పాపలకోసం అమెరికా స్త్రీల తహతహ

న్యూయార్క్, మార్చి 19: టెస్ట్‌ట్యూబ్ పాపలకు తల్లులు కావాలని కోరుతూ 3000 మంది అమెరికన్ మహిళలు దరఖాస్తులు పెట్టారు. అందు 35 మందికి ఆ ప్రక్రియ జరిగింది. అందులో కనీసం అరడజను మంది గర్భవతులయినట్లు వైద్యులు చెప్పారు.

అమెరికాలో మొట్టమొదటి టెస్ట్‌ట్యూబ్‌పాప ఆస్పత్రిఅయిన నార్‌ఫోక్ జనరల్ ఆస్పత్రి [వర్జీనియా] వైద్యులీ విషయం చెప్పినట్లు టైమ్ పత్రిక న్యూస్ మేగజీన్ ప్రకటించింది.

అయితే ఎంతమంది పూర్తికాలం గర్భవతులుగా ఉండేది అప్పుడే చెప్పటం కష్టమని, 50 శాతం వరకు సఫలం కావచ్చునని భావించబడుతున్నదని జార్జియా స్టేట్ యూనివర్శిటీ జోన్స్ దంపతులు అన్నారు. ఈ లెక్కన అమెరికా తొలి టెస్ట్‌ట్యూబ్ పాప ఈ సంవత్సరం ఉత్తరార్థంలో జన్మించవచ్చునని వారన్నారు.

నార్‌ఫోక్‌లో జరుగుతున్న ఈ ప్రక్రియలో— మహిళ అండాశయం నుండి అండాన్ని తీసి, బయట ఆమె భర్త రేతస్సుతో రసాయనిక సంయోగం జరిపిస్తారు. ఇది సంవత్సరం క్రితం తొలి బ్రిటిష్ టెస్ట్‌ట్యూబ్ పాప లూయీ బ్రౌన్ జననానికి అవలంబించిన ప్రక్రియ వంటిదేనని వారు తెలియజేశారు.

గూఢచారుల అరెస్టు

న్యూఢిల్లీ, మార్చి 19:

నౌకాబల, సైనిక ప్రధాన కార్యస్థానంలో ఇద్దరిని ఢిల్లీ పోలీసులు గూఢచారి ముఠా వారనే అనుమానంపై అరెస్టు చేశారు. వారిని జ్యుడిషియల్ కస్టడీలో వుంచవలసిందిగా అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు శ్రీ ఎస్. ఎం. అగర్వాల్ ఆదేశించారు. ఆ ఇద్దరి పేర్లు అమిచంద్ తారాచంద్.

అనుమానితులను ప్రశ్నించిన పిదప వారికొన్ని ఎర్రలు గైకొనబడుతున్నవని స్పెషల్ బ్రాంచి పోలీసులు తమ దరఖాస్తులో పేర్కొన్నారు.

తారాచంద్ నౌకాబల కార్యస్థానంలో బంట్రోతు. ఇతనిని గతవారం 19న అరెస్టు చేశారు. ప్రశ్నించగా తాను అధికార పరికత పత్రాలను, సమాచారాన్ని పాకిస్తాన్ దవుత్య కార్యాలయోద్యోగి ఒకరికి అమ్మినట్లు అంగీకరించాడు. 1977 మార్చి నుంచి ఇలా సమాచారం చేరవేస్తున్నట్లు కూడా వప్పుకున్నాడని పోలీసులు తెలిపారు.

ఇంకా దర్యాప్తు జరిగిన ఒక గూఢచారి ముఠా తాలూకు సమాచారం వెల్లడి కావస్తుందని పోలీసులు వాదించారు.

అమిచంద్ కూడా ఇంటి సమాచారాన్ని 1977 నుంచి ఒక విదేశీ దవుత్య కార్యాలయానికి అమ్ముతూ వచినట్లు తెలిందని ఇతను సైనిక కార్యస్థానం డైరెక్టరేట్ ఆఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్సులో బంట్రోతు.

కాకినాడలో రాష్ట్ర స్వాతంత్ర్య యోధుల మహాసభ

కాకినాడ మార్చి 19:

ఈ నెల 26 నుండి 28 వరకు మూడు రోజులపాటు యిక్కడ జరిగే రాష్ట్ర స్థాయిన స్వాతంత్ర్య సమరయోధుల సమావేశములను పురస్కరించి మొదటి ప్రారంభించగలరని ఆ. భా స్వాతంత్ర్య సమరయోధుల సమితి కార్యదర్శి శ్రీ టి. ఎస్. రాజు పత్రికలవారికి తెలిపారు.

స్వాతంత్ర్యయోధుల పిలలకు మనుమలకు విద్యా వైద్య నిరుద్యోగ కలగిన విషయంలోనూ సాంకేతిక విద్యాలయాలలో సీటు రిజర్వేషను విషయంపైన చర్చించగలదనీ వారు పేర్కొన్నారు. సభలకు వచ్చే వారికి ఉచిత వసతి భోజన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు.

వచ్చేనెల 26 నుండి 28 వరకు ఇందూరులో జరిగే జాతీయస్థాయి సదస్సుకు యానికి ఆమ్ముతూ వచినట్లు తెలిందని ప్రధాని శ్రీమతి గాంధి ప్రారంభోత్సవం చేయగలరని వారు వెల్లడించారు.

ఉక్కు పారిశ్రామికులకు మరుడి సరుకు సరఫరా : మంత్రి హామీ

న్యూఢిల్లీ, మార్చి 19: ఉక్కు పరిశ్రమకు ముడి పదార్థాల సరఫరాను హామీ చేసేందుకు ప్రభుత్వం అల్పకాలిక, దీర్ఘకాలిక చర్యలు తీసుకుంటుందని కేంద్ర వాణిజ్య శాఖ, ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ ప్రణబ్‌ముఖర్జీ నేడు హామీనిచ్చారు.

అఖిల భారత స్టీల్ రీరోల్డ్స్ సంఘ 7 వ వార్షిక సమావేశానికి ప్రారంభంచేస్తూ శ్రీ ముఖర్జీ ఈ విషయం తెలియజేశారు.

ఇనుప దుంగలు తదితరసామగ్రి సంపేణి విధానాన్ని గురించి ప్రస్తావిస్తూ ఆయన— జాయింట్ ప్లాంటు కమిటీ దేశంలో అభివృద్ధి ముడి పదార్థాలు, వాటికి ఉన్న గిరాకీని సమీక్షించి, విజ్ఞానన పరంలోని అంశాలను దృష్టిలో ఉంచుకొని పరిశీలిస్తున్నదని తెలియజేశారు. సంఘఅధ్యక్షులు శ్రీ విద్యాసాగర్‌గుప్త తమ ప్రసంగంలో— చిన్నతరహా రీరోల్డర్లు పట్ల సవతితల్లి ప్రేమ చూపబడుతున్నదని ఆయన అన్నారు. మేలిరకం బిల్లెట్లు పెద్ద తరహా రీరోల్డర్లకు ఇస్తున్నారని చిన్నతరహా వారికి లోపం భూయిష్టమైనవి సరఫరా చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌కు చంద్రశేఖర్ గుడ్‌బై

బెంగుళూరు, మార్చి 19:

ప్రఖ్యాత క్రికెట్ బౌలర్ భగవత్ ఎస్. చంద్రశేఖర్ ఫస్ట్‌క్లాస్ క్రికెట్ నుంచి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించారు. చంద్రశేఖర్ వయస్సు 35 ఏళ్ళు. 17 ఏళ్ల ఆయన క్రికెట్ రంగాన్ని ఏలారు.

విశాఖలో ప్రపంచ వికలాంగ దినోత్సవం

విశాఖపట్నం, మార్చి 19:

ప్రపంచ వికలాంగుల దినోత్సవం నేడు ఇక్కడ పాటించబడి స్థానిక రాణి చంద్రమణిదేవి వికలాంగ బాలల ప్రభుత్వాస్పత్రిలో జరిగిన ఈ ఉత్సవాలు అనువర్తించిన డెప్యుటీకలెక్టరు బి. లలకు మీ గ్రాంటులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిత్రలేఖన పోటీలు నిర్వహించబడినవి.

తిరుపతి ఆసుపత్రిలో పసిబిడ్డ అపహరణ

తిరుపతి, మార్చి 19: ఈ నెల 16 వ తేదీ రాత్రి తిరుపతిలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి 3 రోజుల చిన్నారి బాలుని గుర్తుతెలియని దుండగులు దొంగిలించుకునిపోయిన ఉదంతం ఒకటి తెలియవచ్చింది. ఆ ఆసుపత్రిలో ఈ నెల 14 వ తేదీ ఉదయం శ్రీమతి నాగమణి బాలుణ్ణి ప్రసవించింది. 16 వ తేదీ రాత్రి 10 గంటలకు ఆమె నిద్రిస్తున్నప్పుడు పై సంఘటన జరిగింది. ఈ రోజు వరకు పిల్లవాని జాడ తెలియలేదు. తిరుపతి పోలీసులు కుక్కలను రప్పించి ముద్దాయిలను కనుగొనటానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

శ్రీమతి నాగమణి తిరుమలలోని ఒకప్రయివేటు కాన్వెంటు పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు. ఆమె భర్త నాగభూషణ శర్మ తిరుమలలోని దేవస్థానం పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నారు. తిరుపతి ప్రసూతి ఆసుపత్రిలో ఈ విధంగా జరగడం ఇదే మొదటి సారి. [స్వ.వి.]

3.75 టన్నుల వెండి పట్టివేత

బొంబాయి, మార్చి 19: నిన్న ఉదయం కస్టమ్స్ అధికారులు పరిత్రాత్మకమైన దాడి జరిపి 3.75 టన్నుల వెండిని చేపలు పట్టే మర బ్రాంలరు మండి పట్టుకున్నారు. ఈ వెండి విలువ 3.15 కోట్ల మేరకు ఉండగలదని అంచనా.

వెండి దిమ్మలు గల 121 ప్యాకెట్లు 30 కె. జి. ల బరువుగల దిమ్మలు గల వెండిని స్వాధీనపరుచుకున్నారు.

కొలాబా జిల్లా ధర్మకాట్ కయ్య వద్ద ట్రాలరును వెంబడించడం ప్రారంభమైంది. ట్రాలర్ తప్పించుకు పోవడానికి ప్రయత్నించినదని కస్టమ్స్ కలెక్టర్ శ్రీ సోనవాన్ చెప్పారు 90 నిముషాల తరువాత కస్టమ్స్ అధికారులు ధైర్యం చేసి ట్రాలరులోకి ప్రవేశించగలిగారు

వైద్యంలో సింకోరాషియా ప్రాముఖ్యం

కాకినాడ, మార్చి 19:

"సింకోరాషియా అన్న మొక్క పేరుకు వైద్య చికిత్సలో అత్యంత ప్రాధాన్యత ఉందనీ, ఇది కాన్సర్, హిస్టీరియా, కుష్ఠు వంటి వ్యాధులను నయం చేస్తుందని పైపూరుకు చెందిన శ్రీ గనపతి సచ్చిదానంద స్వామిజీ ఇటీవల ఇక్కడ తెలిపారు.

పైపూరులోని తన ఆశ్రమంలో వంద ఎకరాలలో ఈ మొక్కలను పెంచడానికి నిర్ణయించామనీ ఆశ్రమం, పూటీ సమీపంలో మొటు పాలెంవద ఉన్నదని ఆయన తెలిపారు.

స్వైయినరాజ సోదరి దీనికిగాను ఆరు లక్షల రూపాయలను విరాళమిచ్చిందని ఆయన తెలిపారు.

భారతదేశంలో పుటి వేళ్ళుపాతుకుపోయిన వేదాంతాన్ని ప్రజలు మరిచిపోయారనీ, ఇతర విషయాలలో ఆసక్తి ఎక్కువైందని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం భారతదేశంలోనే ఉండి వేదాంత, ఆధ్యాత్మికపరమైన ఉపన్యాసాలివ్వాలను కుంటున్నామనీ, వివిధ దేశాలలో పర్యటించి ఉపన్యాసాలివ్వనని ఆయన తెలిపారు.

ఈ మొక్కలేనను ఉపయోగించి మూడు నెలలలోగా నూట్రా వ్యాధులను స్వామిజీ బాగుచేస్తారని వానిరెడ్డి బైరవమూర్తి తెలిపారు. హి.స.

గూడూరు - విజయవాడ లింక్ ఎక్స్‌ప్రెస్‌కు అదనపు పెట్టెలు : దక్షిణ మధ్య రైల్వే జి. ఎం. హామీ

నెల్లూరు, మార్చి 19: గూడూరు— విజయవాడల మధ్య లింక్ ఎక్స్‌ప్రెస్‌కు పెట్టెలు పెంచే విషయం పరిశీలిస్తామని దక్షిణమధ్యరైల్వే జనరల్ మేనేజరు శ్రీ నీలకంట శర్మ వాగ్దానం చేశారు.

13వ తేదీన శ్రీ శర్మ ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ తన్ను కోస్టు ఎక్స్‌ప్రెస్‌ను గూడూరు వరకు పొడిగించినట్లయితే ఇతర ప్రాంతాల ప్రజలకు అసౌకర్యం కలుగుతుందన్నారు.

హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులు తమ సీట్లను గుర్తించడం కష్టంగా ఉందనీ, తమ రిజర్వు సీటును గుర్తు పట్టకుండానే ఎక్స్‌ప్రెస్ వెళ్ళిపోతోందని, ప్రయాణికులకు కలిగే ఈ అసౌకర్యాన్ని తొలగించాలని జనరల్ మేనేజరుకు విజ్ఞప్తి చేయగా ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్‌ను ఆయన కోరారు.

కైత్వే సిబ్—నే, ఇతర సౌకర్యాలను శ్రీ శర్మ పరిశీలించారు.

నెల్లూరు కైత్వే స్టేషన్‌లోమరో బుకింగ్ నిర్మాణం చేయవలసిన అవసరాలను ఆయన పేర్కొనగలరు.

జిల్లా కలెక్టరుతోను, మున్సిపల్ కమిషనర్‌తోను ఈ విషయమై ఇదివరలో చర్చలు జరిపామని, అంతేకాకుండా వారు ఈ అభివృద్ధి పథకానికి సహకరిస్తామని శ్రీ శర్మ పేర్కొన్నారు.

కట్టడం మధ్యలోనున్న విజయమహల్ రైల్వే క్వార్టర్స్ వద్ద పోవర్ బ్రిడ్జి నిర్మించాలని డాక్టర్ శేషిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఇటువంటి బ్రిడ్జిల నిర్మాణానికి అయ్యే ఖర్చులో సగం మున్సిపాలిటీవారు మూడింట రెండు వంతుల భారం భరించవలసి ఉంటుందని వారు ముందుకు వస్తే రైల్వే వారు ఈ నిర్మాణాన్ని వెంటనే చేపడతారని రైల్వేస్ చీఫ్ ఇంజనీర్ తెలియజేశారు.

నెల్లూరునుండి రోజూ ఆదనంగా 40 వాగన్లు నడపాలని కృష్ణపట్నం ఉప్పు వ్యాపారులు విజ్ఞప్తి చేశారు. [స్వ.వి.]

కడప, మార్చి 19 :

స్థానిక శోభా కళా పరిషత్తువారు ఏప్రిల్ నెలలో రాష్ట్ర స్థాయిలో శాస్త్రీయసంగీత సంగీతము, వీణ వయులిను, వేణువు మొదలగు వాటిలో జూనియర్, సీనియర్ స్థాయి పోటీలు జరుపుతారు. వికలములకు కార్యదర్శి, శోభా కళాపరిషత్, రవీంద్రనగర్ కడప —516003కి వ్రాసి దరఖాస్తులు పొందవచ్చు.

జ్యోతిష్యం

ఉద్యోగ చిక్కులు, వ్యాపార సమస్యలు కోర్టు వ్యవహారం, ఋణబాధ, వివాహఆటంకము ప్రేమభంగం, సంతానదోషం, అనారోగ్యం, శత్రుత్వం మొ. సమస్యలను వ్రాస్తూ 50 పైసల స్టాంపులు, పేరు, వ్రాసే స్థలం పంపితే—తగిన సలహా, శాంతిచేయువిధానం తాపి పంపెదము.

ఎస్. ఏ. షరీఫ్, M.A., జ్యోతిష్యులు

పరవకట్ట, పరవరావుపేట, గుంటూరు జిల్లా.

అగ్రికల్చర్ ట్రయినింగు

ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ బోర్డు, హైదరాబాదు జరుపు అగ్రికల్చర్ లోయర్, హయ్యర్‌కు తెలుగులో 2 నెలలు శిక్షణ ఇవ్వబడును.

అర్హత:— 8th pass or degree pass or failed అభ్యర్థులు.

ఉచితము :— పుస్తకములు, పట్టీలు, ఇనిగాక శిక్షణలో పరికరాలు, పురుగుమందులు రూ. 150లు స్టయిపండు ఇవ్వబడును. పోస్టు ద్వారా కూడా శిక్షణ కలదు.

ప్రభుత్వ పరీక్ష పాసైన అభ్యర్థులు [1] ఫీల్డ్‌మెన్, [2] పి.డి.ఎస్, [3] సి.ఆర్.ఓ. [4] పాల కేంద్రములలోను [5] అగ్రికల్చర్ ఫ్యాక్టరీలలోను [6] ఫ్రాన్సు బోర్డ్స్‌గుడు పని చేసే నెలకు రూ.440లనుండి 650రూ.లు వరకు జీతం పొందవచ్చును. ఉద్యోగములు గ్యారంటీగా పొందవచ్చును. స్త్రీలకు ప్రత్యేక వసతులు కలవు. డిగ్రీ టీచర్స్‌చే శిక్షణ ఇవ్వబడుతుంది. దరఖాస్తు ఇతర వివరములకు 3—4—1980 తేదీలోగా ఈ క్రింది అడ్రసుకు 3 రూ.లు ఎం. ఒ. ద్వారాగాని, నేరుగాగాని చెల్లించి పొందవచ్చును.

గమనిక:— అడ్రసు క్లియర్‌గా వ్రాయవలెను.

Principal, S. R. T. Agriculture Training College, Nimma Thota, (Regd. by Govt. No. 143/79) Narasaraopet - 522 601 (A. P.)

గిరిజన క్రీడలు వాయిదా

హైదరాబాద్ మార్చి 19

రాయిన్న పరిస్థితి కారణంగా విశాఖ పట్టణం అరకులోయ ఈ నెల 22, 23 తేదీలలో జరిగే ద్వితీయ రాష్ట్ర స్థాయి గిరిజన పోటీలు వాయిదా పడినాయి. ఈ పోటీలు అరకులోయ నే మే 11, 12 తేదీలలో జరుగుతాయి.

సుదర్శన్ 35 MMలో ఉ. 11.30





21వ జాతీయ బహుమతులు

పుస్తకాలు, ఇతర ప్రచురణల డిజైనింగ్, ప్రింటింగ్‌లో శ్రేష్ఠత

ప్రింటింగు, డిజైనింగులో శ్రేష్ఠతకు 21 వ జాతీయ బహుమతుల పోటీకి ప్రింటర్లు, పబ్లిషర్లు, మెటల్ ప్రింటర్లు, అడ్వర్టయిజింగ్ ఏజెన్సీలు, ఆర్ట్ స్టూడియోలు మొ॥ ఎంట్రీలు పంపుకోవచ్చు.

ప్రింటింగు, పబ్లిసిటీ, డిస్‌ప్లే పనులలో వివిధ రకాలు, 55 తరహాలలో బహుమతికి అర్హమవుతాయి. ఒకటే ఎంట్రీకి ప్రింటర్లకు, డిజైనర్లకు/పబ్లిషర్లకు విడివిడిగా బహుమతులు యిస్తారు. ప్రతి తరహాలో మొదటి, రెండవ బహుమతులు, సర్టిఫికేట్ ఆఫ్ మెరిట్ ఉంటాయి.

1-1-1979 నుండి 31-12-1979 లోగా వెలువడినవి పోటీకి అర్హమవుతాయి.

ఎంట్రీలు స్వీకరించుటకు ఆఖరు తేదీ 15-5-1980

వివరాలకు, ఫారములకు వీరికి వ్రాయండి:

హెచ్. సి. గాంధి,
ప్రొడక్షన్ మేనేజరు,
డైరెక్టరేట్ ఆఫ్ అడ్వర్టయిజింగ్ అండ్ విజువల్ పబ్లిసిటీ,
3 వ అంతస్తు, పి.ట

పుస్తక ముక్క

వచన అలగరి వర్షిక — 1980, ఇంగ్లీష్, తెలుగు, హిందీ, సోషల్, సైన్సు, లెక్కలు; పాకెట్ సైజ్ కలవు.
స్పష్టత బుక్ డిపో, రాజమండ్రి—1.

ఏజంట్లు కావలెను

నవరంగ్ ఫాబ్రిక్స్ [ఇండియా] వారికి సేల్సు ఏజంట్లు కావలెను. వ్రాయండి.
Navrang Fabrics (India)
Meerut City (U.P.)

కావలెను

వ్యక్తిగతులు, పిల్లలు ఆఫీసర్లు, కమీషన్ పని చేయుటకు కావలెను. ఉచిత కరపత్రములకు, వివరములకు వేడి వ్రాయుండి.
ఎ. పి. యస్. యస్. మెయిన్ రోడ్, పోస్టు బాక్సు నెం 47. రాజమండ్రి-533101

మిర్యాలగూడ ఫిర్యాదుల విభాగ సమావేశం

మిర్యాలగూడ మార్చి 19:

మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్‌లో వివిధ కార్యక్రమాలకు అందిన 61 ఫిర్యాదులలో 40 ఫిర్యాదులను పరిష్కరించినట్లు డివిజన్ స్థాయి ఫిర్యాదుల విభాగ సమావేశములో వెల్లడయింది. సమావేశానికి ఆర్. డి. వో శ్రీ డి. చక్రపాణి అధ్యక్షత వహించారు. ఫిర్యాదులు పరిశీలించే నిమిత్తం గ్రామాలలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రవేశపెట్టిన పద్ధతులను సమీక్షించారు. ఈ సమావేశానికి డివిజన్‌లోని తహశీల్దారులు, మండల వికాసాధికారులు లోక్‌పద్దు సభ్యులు శ్రీ జి. ఎస్. రెడ్డి, శాసనసభ్యులు శ్రీ అరిబండి లక్ష్మీనారాయణ, మిర్యాలగూడ మహాశీల్దారు శ్రీ యస్. లింగప్ప తదితరులు పాల్గొన్నారు. (స్వ. వి.)



రాయచోటి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తయారు చేసిన తుఫాన్‌షెల్టర్ నమూనా, దీనిని బొంబాయిలో జరిగిన జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించారు. నమూనాకు రూపకల్పన చేసిన సైన్స్ అసిస్టెంట్ శ్రీ పి. నీలకంఠరావు, విద్యార్థి సి. ఎస్. గౌస్‌పీర్ చిత్రంలో వున్నారు.

కరవాలుకు త్వరలో డ్రయినేజి పథకం: మంచినీటికి రు. 20 లక్షలతో అదనపు సౌకర్యం

కర్నూలు మార్చి 19:

పట్టణంలో మంచి నీటి సరఫరాను మెరుగు పరచేందుకు మరో మూడు బోర్ హెడ్ కాంకులు వేయాలని చేస్తోందుకు రు. 20 లక్షలు మంజూరు అయిందని రీజనల్ ఇంజనీరు శ్రీ బి. పుల్ రెడ్డి ఇక్కడి విలేకరులకు చెప్పారు. డ్రయినేజి పథకం త్వరలోనే చేపట్టడం జరుగుతుందని, ఇందుకు అవుడే రు. 50 లక్షలతో అంచనాలు రూపొందించడం జరిగిందన్నారు. కర్నూలు పురపాలక సంఘానికి 4. జనరేటర్లను మంజూరు చేయటానికి ప్రభుత్వం అంగీకరించిందని ఆయన తెలిపారు. (స. వి.)

మద్రాసులో సాహితీ కార్యగోష్ఠి

హైదరాబాదు, మార్చి 19

తెలుగు సాహిత్యంలో విమర్శ—అనువాదాలు అను అంశంపై విశ్వసాహితి మద్రాసులో సాహితీ కార్యగోష్ఠి ఏప్రిల్ 12, 13 తేదీలలో ఏర్పాటు చేయబడుతున్నది. ఈ కార్యగోష్ఠిలో రాష్ట్రం నుంచి 25గురు ప్రముఖ అనువాదకులు, విమర్శకులు పాల్గొనెదరు. ఈ వర్క్‌షాపు పందర్భంలో గత సంవత్సరం వెలువడిన విమర్శ—అనువాద గ్రంథాల గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాలకు చేసిన సహాయాలు, వివిధ పోకడల గురించి చర్చ జరుగును. ఈ వర్క్‌షాపును ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ సహకారంతో నిర్వహించబడును. డైరెక్టరు శ్రీ పోతుకూచి సాంబశివరావు.

లారీలు ఢీకొని బాలిక మృతి

సిద్దిపేట, మార్చి 19:

సిద్దిపేటకు సుమారు 5 మైళ్ళదూరంలో ఇటీవల ఇబ్రహీంనగర్ గ్రామమ్ము వద్ద ఎదురు ఎదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొనగా సిమెంటు లారీలకి తలితోపాటు ప్రయాణంచేస్తున్న సుమారు 13 ఏళ్ళ బాలిక బొమ్మరి లక్ష్మి లారీలో నుండి క్రింద పడి వెంటనే మృతి చెందినది. సిద్దిపేట రూరల్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ రాజిరెడ్డి కేసు రిజిస్టర్ చేసుకొని సిమెంటు లారీ డ్రైవర్‌ను అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వాహనాల ప్రమాదాలు తరచుగా జరుగుతున్నందున ప్రజలు చాల ఆందోళన చెందుతున్నారు. వాహనాలను నిరక్షరంగా నడిపేవారిపై చర్య తీసుకోవలసిందిగా ప్రజలు రాష్ట్ర ప్రభుత్వమునకు విజ్ఞప్తిచేశారు.

అనంతపురం ఇంజినీరింగ్ కాలేజిలో గోష్ఠి

అనంతపురం మార్చి 19:

స్థానిక ఇంజినీరింగ్ కళాశాలలో గ్రామీణ ప్రాంతాలకు సాంకేతిక పరిజ్ఞానం బదిలీకి జాతీయ సేవా పథకం పాత్ర అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమం సమన్వయకర్త శ్రీ టి. ఆర్. సి. రెడ్డి స్వాగతం చెప్పారు. ప్రిన్సిపాల్ డి. ఎం. ఆర్. శర్మ ప్రారంభోపన్యాసం వివరించారు. డా. డి. బాబూరావు ప్రకరణ వ్యవహరించారు. సమన్వయకర్త డా. టి. వి. వెంకటశేషయ్య కూడా పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాలకు సాంకేతిక పరిజ్ఞానం బదిలీ అశయాలు లక్ష్యాలు అనే అంశంపై పోలీసర్ టి. వి. లక్ష్మణరావు ప్రసంగించారు. డా. . లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. లెక్చరరు డా. టి. వి. పళనిజాన్ ప్రొఫెసర్ డి. మురళీకారు సరావు ప్రసంగించారు.

సాంకేతిక పరిజ్ఞానం బదిలీకి ఎన్. ఎస్. ఎస్. వలంటీర్ పాత్ర అనే అంశంపై డా. వి. వెంకటశేషయ్య ప్రసంగించారు. డా. యు. వి. శేషయ్య అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ కె. చంద్రమౌళి డా. . సంజీవ ప్రసంగించారు.

ఎప్పుడూ ఫ్యాషన్‌తో అలరారే
హాకోబా
ఎంబ్రాయిడర్ చేసిన ఫేబ్రిక్స్ మరియు ఎంబ్రాయిడర్ చేసిన స్టిచ్డ్ విస్తుతమైన శ్రేణిలో డిజైన్లు మరియు ఫేబ్రిక్స్, చీరలు, పెటీకోట్లు, బ్లవుజులు (జాకెట్లు), నైటీలు, పిల్లల బట్టలు మొదలైనవాటికోసం
వ్యాపార సమాచారంకోసం
హాకోబా షాప్స్
95, ఎం. జి. రోడ్, ఎ. బి. బ్లాక్
బొంబాయి 400 004
ఫోన్: 352938
ఎంబ్రాయిడరీ మార్ట్
147, డాక్టర్ డి. ఎస్. ఎ. మార్గ్
బొంబాయి 400 002
ఫోన్: 315125
ఎంబ్రాయిడరీ మార్ట్
562, 5వ రోడ్
బ్లాక్ ఎ, వసంత్ విహార్
సంగీత్ నగర్
అహమ్మదాబాద్ 380 002
RB/FC/TEL/460

పేదలకు ఉచితంగా ఇచ్చే 1530 బస్తాల రవ్వ: వరంగల్‌లో ఇద్దరిపద్ద స్వాధీనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 19:

వరంగల్‌లో తనిఖీలు చేపడుతుండగా పేదలకు పంపిణీ చేయవలసిన గోధుమ రవ ఇద్దరు వ్యక్తుల నుండి స్వాధీనం చేసుకున్నట్లు ఇందులో సంబంధం వున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోగలమని పౌర సరఫరాల శాఖమంత్రి శ్రీ సి. గంగారెడి శాసనసభలో హామీ ఇచ్చారు.

శ్రీ ఎం వేంకట్ ప్రభృతులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ లయ్యపు రెడి అనే వ్యక్తివద 1018 బస్తాల గోధుమ రవ అన్వారీ అనేవ్యక్తి వద 514 బస్తాల గోధుమ రవ నిల్వలు గత జూన్‌లో జిల్లా పరఫరా అధికారి పటు కున్నటు మంత్రి తెలారు

అక్రమ నిల్వలు వుంచిన వారిని అరెస్టు చేయలేదని వారిపై ప్రాసిక్యూషన్ చర్య తీసుకుంటున్నటు ఒక ప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు

ఇందులో గూడుపు గాని వుంటే వారిపై చర్య తీసుకుని సభకు తెలియ జేస్తానని శ్రీ పూల సుబయ్య (కమ్యా) ప్రశ్నకు మంత్రి శ్రీ గంగారెడ్డి జవాబిచ్చారు

స్వాధీనం చేసుకున్న రవ నిల్వలను ప్రభుత్వం మార్కెట్‌లో అమ్మివేసి సొమ్మును ప్రభుత్వం జమ చేసినటు మంత్రి తెలారు.

పామోలిన్ నూనె పుష్కలంగా విని యోగ దారులకు లభిస్తున్నందున రెడ్ నూనెకు బదులు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఉపయోగించుకో లేదని మరో ప్రశ్నకు పౌర సరఫరాల మంత్రి తెలారు. రెడ్ నూనె వాసన వుండడం వల్ల ధర అధికం కావడం వల్ల వినియోగదారులు ఆ నూనెను ఎంపిక చేయడం లేదని శ్రీ బగారెడి వివరించారు

లాండ జిల్లాలో పాలిటెక్నిక్ కాలేజి స్థాపన: మంత్రి వెల్లడి

మిర్యాలగూడ మార్చి 19:

(ఆంధ్రపత్రిక విలేకరి)

నల్గొండజిల్లాలో త్వరలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి వెల్లడించారు. నల్గొండ లలిత కళాపరిషత్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి లలిత సంగీత పోటీలు ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశములో ప్రసంగిస్తూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించేవారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తున్నదనిఆయన అన్నారు. సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ ఎ. రాజారెడి అధ్యక్షత వహించారు. లలిత కళాపరిషత్ అధ్యక్షులు శ్రీ కె. రామచంద్రమూర్తి తొలుత సభకు స్వాగతం పలికారు. ఈ రాష్ట్ర స్థాయి సాహిత్య సంగీత పోటీలలో వక్తృత్వపు పోటీలో వి. వి కాలేజి హైదరాబాద్‌కు చెందిన విద్యార్థులు శ్రీ ప్రదీప్ కుమార్ శ్రీ శేఖర్‌లకు ప్రథమ బహుమతులు లభించాయి క్విజ్ పోటీలో సర్దార్ పటేల్ కళాశాల విద్యార్థులకు ప్రథమ బహుమతి లభించింది. గేయరచనలో ఆంధ్ర ప్రాచ్య కళాశాల హైదరాబాదు విద్యార్థి శ్రీ వై. సుధాకరరావుకు ప్రథమ బహుమతి లభించినది. లలిత సంగీతపు పాటల పోటీలో సికింద్రాబాద్‌కు చెందినకుమారి యం.యస్. లక్ష్మికి ప్రథమ బహుమతి సరస్వత పరిషత్తు విద్యార్థిని కుమారి రాధా అయ్యలక్ష్మికి ద్వితీయ బహుమతి లభించాయి. పురుషుల పాటల పోటీలో శ్రీ రాధా విఠల్ రావుకు ప్రథమ బహుమతి శ్రీ ఇజరా శాస్త్రికి ద్వితీయ బహుమతులు లభించాయి.

మిర్యాలగూడలో కూడా హెడ్ పోస్టాఫీసు

భువనగిరి తాపాటు మిర్యాలగూడలకి కూడా హెడ్ పోస్టాఫీసును మేనెలలో ప్రారంభిస్తారని రీజినల్ పోస్టల్ వర్గీను డైరక్టర్ శ్రీ వి. బలగురు హామీ ఇవ్వటం పట తాలూకా జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జంగిని చంద్రశేఖర్ వర్మం ప్రకటించారు. పాతపోస్టాఫీసుకు మరమ్మతులకై పోస్టల్ ఇంజనీరింగు విభాగంవారు అంచనాలు తయారు చేయటమైనది. గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి సమస్యలు పరిష్కరించుటకు గాను త్రైమాసిక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ బలగురు చెప్పారని ఆయన తెలిపారు.

బార్ సోపుల యూనియన్

మిర్యాలగూడ బార్ సోపుల్ వర్కర్స్ యూనియన్ సమావేశము శ్రీ కె. జనార్దన్ అధ్యక్షతలో జరిగింది. ఈ సమావేశంలో మాతన కార్యవర్గంగా ఎన్నికైనారు. అధ్యక్షులు శ్రీ పి. సర్వయ్య ఉపాధ్యక్షులు శ్రీ కె. రంగారావు ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్. మల్లయ్య సహాయ కార్యదర్శి శ్రీ కె. పాండుకోశాధికారి శ్రీ మటం రాజు 10 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. గౌరవ సలహాదారులుగా శ్రీ జంగినిచంద్రశేఖర్, శ్రీ టి. సుబ్రహ్మణ్యం, శ్రీ ఎం. సోములు.

మిర్యాలగూడ పింఛనుదారుల సంఘం

మిర్యాలగూడ తాలూకా పింఛను దారుల సంఘం అధ్యక్షుడుగా శ్రీ శేషగిరిరావు ఉపాధ్యక్షుడుగా శ్రీ మహ్మద్ జీజాన్ కార్యదర్శిగా శ్రీ మహ్మద్ అమ్మాసులా కోశాధికారిగా శ్రీ అబుల్ రహ్మాన్ ఎన్నికయ్యారు. మరో నలుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్ని కయ్యారు.

జిల్లా పరిషత్తు కార్యాలయం

నల్గొండ జిల్లా పరిషత్తు ఉపప్రధాన కార్యనిర్వహణాధికారి శ్రీ అచ్చయశాస్త్రి ఉపాధ్యాయ సమస్యల పట మొండి వైఖరిచూపించడం పట నల్గొండ జిల్లా పరిషత్తు కార్యాలయం ముందు ఇటీవల ధర్నా చేసారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు (ఉపాధ్యాయ ప్రతినిధివర్గం) శ్రీ శ్యాను సుందరరావు ప్రసంగిస్తూ ఈ జిల్లాలో సక్రమముగా అన్ని కేడరులనీ యారిటీ జారీతో నింతవరకు తయారు చెయకుండా. రెండుసంవత్సరాలు గడుసున్నా సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు సెల్వన గ్రేడు ఇవ్వటంలేదని ఉన్నత పాఠశాలలకు సేవనరీ కాంటిన్‌జెన్సీ నిధులు సక్రమముగా పకాలములో మంజూరు చేయకపోవటంపట ఈ ధర్నా ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకవస్తున్నటు గా ఆయన చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యాయసంఘం అధ్యక్షులు శ్రీ సి. బసవరాజు ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్రీ శ్రీపాదపండరీ తదితరులు ప్రసంగించారు.

ఉత్తమ రైతు పెంటయ్య

మిర్యాల గూడ మార్చి 19:

రామన్నపేట తాలూకాలో వ్యవసాయశాఖ వారు, ఆహారధాన్యాల అధికోత్పత్తికి కృషి చేసినందుకు గాను వ్యవసాయ శాఖవారు బహుమతులు అందజేస్తారని భువనగిరి వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

ఉత్తమ వ్యవసాయ దారులకు, ఉత్తమ గ్రామానికి ఉత్తమ గ్రామ పంచాయితీలకు కూడా బహుమతులందజేశారు. ఉత్తమ వ్యవసాయ దారుడిగా పహిల్వాన్‌పూర్ గ్రామానికి చెందిన శ్రీ పెంటయ్యకు సిల్వర్ ట్రాఫీ నిచ్చారు. అందజేశారు.

ఉద్యోగ నిర్వహణలో అరవారు పెరకా పరి గ్రామానికి చెందిన గ్రామాభివృద్ధి అధికారులకు చౌటుప్పల్ సబ్‌ఇన్‌స్పెక్టర్ గుండ్రాం పరి వ్యవసాయ విస్తరణ అధికారి లను ఎన్నుకున్నామని ప్రతి ఒకనికి చేతి గడియారములు బహుమతులుగా అందజేశారు. (స్వ. వి.)

20 నుండి సిటీ కాలేజి తిరిగి ఆరంభం

హైదరాబాదు, మార్చి 19:

ఈ నెల 20 నుండి ప్రభుత్వ సిటీ కాలేజి తిరిగి తెరుచబడుతుందని ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు ఒక ప్రకటనలో తెల్పినారు.

మీరు ఆశించే అనుకూలాలన్నీ అమరిన ఒకే ఫ్యాన్
ఖైతాన్ ఫ్యాన్

ఓ బాలాజీ!

అనేక సంవత్సరాలు నిన్ను నేను హృదయపూర్వకంగా ధ్యానిస్తున్నాను. రాత్రికి రాత్రే అజ్ఞాకారి అయ్యేందుకు నేను ఎప్పుడు ప్రార్థించలేదు. వరం కోరలేదు. నీ దయచే కష్టించి సంపాయించి, రోజువారీ సంపాదనతో నేను సంతృప్తిచెందాను. ఒంటరిగా ఉన్నప్పుడు నేను సంతోషంగా ఉన్నాను. కష్టపడి సంపాయించి సామాన్య మైన జీవితాన్ని గడిపాను. అయితే ఇప్పుడు నేను ఎక్కువగా నా కుటుంబ సౌభాగ్యానికి దాసోహమయుతున్నాను. నా ఇద్దరు కుమారులు స్కూల్లో చదువుతున్నారు. పంతొమ్మిదు కుమార్తెలు పెళ్లి గురించి ఆలోచించవలసిన వయసులోకి వచ్చారు. మరియు ఆఖరి కుమారుడు నాలుగుసంవత్సరాల వయసులోఉన్నాడు. ఓ భగవాన్, ఇతనికు ఎందుకు చెబుతున్నానంటే నా కుమార్తె వివాహానికి నేను మొదటగా ఆలోచించవలసినది నేను ఇవ్వవలసిన కట్నం. ప్రతి కుమార్తెకు బంగారు ఆభరణాలుగాను 400 నుంచి 800 గ్రాముల బంగారాన్ని నేను ఏర్పాటుచేయాలి. దాని విలువ ఇప్పుడు రు. 4000 నుంచి 9000 వరకూ ఉంది. మరియు రుసుములు, ఖర్చుల రూపంలో రు. 5000 అవసరమై ఉంది. అంత పెద్ద మొత్తాన్ని నేను ఎప్పుడు ఎలా సమకూర్చగలను. ఈ ఆలోచనలన్నిటితో రోజు తోజుకో నేను ఆనందమయ జీవితాన్ని గడుపుటకు ధైర్యాన్ని కోల్పోతున్నాను. నాకు ఇప్పుడు 50 సంవత్సరాలు దగ్గరపడుతున్నాయి. నా ఈ బాధలన్నిటి నుంచి విముక్తి చేసే మార్గంలోకి తయారుచేసి నన్ను నడిపించవలసింది. నీ సహాయం కోసం అర్థిస్తున్నాను. కాని పక్షంలో సంఘంలో మంచి పేరుతో జీవించుటకు చాల కష్టమగును. నా పిల్లల మరియు నా కుమార్తెల గతి ఏమవుతుంది? ఓ బాలాజీ! నా ఈ చింత నుంచి నన్ను విముక్తుడ్ని చెయ్యి. నేను ఇప్పుడు చాల దయనీయ స్థితిలో ఉన్నాను. వోదేవా! ఒకే ఒక్కసారి నన్ను రక్షించు. ఇంక నీ దయకోసం నేను ఎప్పుడూ కోరను.

నీ భక్తుడు,
ఎన్. సూర్యప్రకాశ్‌రావు

ఓ భక్తా!

ఈ ప్రపంచంలోని మంచినెడ్డల్ని చూచేవాడిని నేను. ఒక్కడినిమాత్రమే. అందరూ సంతోషాన్ని కోరితే నేను ఎవరినీ బాధలలో ఉండమని కోరను. నీ భవిష్యత్తు ఎలా నిర్ణయించి ఉంటే అలా జరగనీయి. వారి శక్తి మేరకు మరియు వారి అవసరాలమేరకు ప్రతి వ్యక్తికీ తన వంతు వస్తుంది. కొంతమంది ఎక్కువ సంపాదన్చవచ్చు. మరికొంత మంది పొగొట్టుకొనవచ్చు. నీవు ఎందుకు విచారిస్తావు. ప్రస్తుత జీవితంలో నీ పాత్ర నీవు నిర్వర్తించు ముందు లోజాల కోసం విచారించకు.

బాలాజీ

నీవు పర్యవసానమని నాకు తెలుసు. ప్రతి చోట ఏ రూపంలో ఉన్నా నీవు అందరిని రక్షించుతావు. ఆంధ్రలో బాలాజీ రూపంలో నీవు ఉన్నావు. ఆంధ్రప్రజలపై దయ చూపించు.

నీ భక్తుడు,
ఎన్. సూర్యప్రకాశ్‌రావు

ఓ పుత్రుడా!

ఆంధ్రలో బాలాజీ రూపంలో నేను ఉన్నానేది నిజం. వారిలో ఆంధ్ర ప్రజలను సంరక్షించుట నా ప్రధాన కర్తవ్యం కూడా. అయితే అనేక శతాబ్దాలుగా మొత్తం ప్రపంచానికి నేను ఋణపడి ఉన్నానని నీకు తెలుసు. నేటికి కూడా మీ అందరికీ నేను ఋణగ్రస్తుడనే. నీకు ఏ విధంగా సహాయపడగలను చెప్పు. నీ దయాళువైన సంరక్షకుడిగా నువ్వు నన్ను చూసేప్పుడు నీ వాటాకు నీకే హక్కు ఉన్నదని నాకు తెలుసు. నిన్ను ఎలా మర్చిపోగలను. నీయొక్క మరియు నీ కుటుంబం యొక్క సౌభాగ్యాన్ని నేను చూడవలసి ఉంది. నన్ను నమ్ము. అవసరమైనప్పుడు నేను ఎప్పుడు నీకు తోడ్పడతాను. నాకు కొంత వ్యథ ఇవ్వు.

బాలాజీ

ఓ దేవా!

ఆరు నెలలు గడిచిపోయాయి. నీ సహాయం కోసం నేను నీవైపు చూస్తూనే ఉన్నాను. నేను తోడ్పడుతానని నీవు యిచ్చిన హామీ ఏమైంది?

నీ భక్తుడు,
ఎన్. సూర్యప్రకాశ్‌రావు

ఓ భక్తుడా!

[illegible]

బాలాజీ

హే బాలాజీ, మాతా పుత్రులారా!

అనేక సంవత్సరాలు ఆరాధన నిమ్మిట నీవు నాకు నిజంగా సంరక్షకునిగా వచ్చావు. తేజి గుజరాత్ సేవింగ్స్ బారికే తుపాకీ గ్రూపులో నా సభ్యత్వం నుంచి లక్ష రూపాయలు బహుమతి గెలుపొందినట్లు నాకు టెలిగ్రామ్ ద్వారా తెలియజేయబడింది.

మా కుటుంబ సభ్యులు నేను నీ దయకు కృతజ్ఞతాలు అందజేసుకుంటున్నాం. నీ మాతా మహాదేవి శ్రీ నవరాత్రి కోసం నీ బిడ్డలు నువ్వు నీ బిడ్డలందరిపై దయచూపవలసిందిగా కోరుతున్నాము.

నీ భక్తుడు,
ఎన్. సూర్యప్రకాశ్‌రావు

మీకోసం ప్రత్యేకం ఇదుగో వచ్చాయి

రుచులకు రుచులూరించే రకరకాల పచ్చళ్లు

మాటైన రుచి, వాసనల్తో చవులూరించే 'ప్రియ' పచ్చళ్లే అవి. కాకా పళ్ళు, కాయలూ, స్వచ్ఛమైన నూనె, అత్యుత్తమ మసాలా దినుసుల అపూర్వ సమ్మేళనం.... ప్రియా పచ్చళ్లు। అధునాతన కర్మాగారంలో, పరిశుభ్రమైన వాతావరణంలో ఇంట్లో చేసినంత జాగ్రత్తగా.... తయారు చేసిన పచ్చళ్ళు నోరూరించే పచ్చడి కావాలంటే 'ప్రియ' పచ్చడి తెచ్చుకోవడమొక్కటే మార్గం. మీరు వెచ్చించే ప్రతి రూపాయికీ 'ప్రియ' పరిపూర్ణమయిన తృప్తి ఇస్తుంది.

మీకు నచ్చే మీరు మెచ్చే పలు రకాల పచ్చళ్లు...
• నిమ్మ కాయ • టొమాటో
• అల్లం • గోంగూర

ఇవన్నీ వెల్లుల్లితోనూ. వెల్లుల్లి లేకుండానూ దొరుకుతాయి.
త్వరలో మామిడి కాయ పచ్చడి కూడా వస్తుంది.

ఎంతో రుచి... ఎంతో రుచి... ప్రియ

తయారుచేయువారు:
ప్రియా ఫూడ్స్ ప్రైవేట్ లిమిటెడ్

Marketed by
Margadarsi Marketing PRIVATE LIMITED
Eenadu Compound, Somajiguda, Hyderabad-500 004

KIRON/PF/80 2

గంటల పంచాంగం

1980 మార్చి 20 గురువారం
శ్రీ రౌద్ర నామ సంవత్సర చైత్ర శుద్ధ పౌర్ణమి సా. 10—41, భరణి సా. 2—50, వర్జ్యం రా. 2—08 ల 3—38 కు.

1980 మార్చి 21 శుక్రవారం
శుద్ధ పంచమి సా. 8—24, కృత్తిక సా. 1—25, వర్జ్యం తె. 4—59 ల

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొకరించిన
నరవర యప్రియు వలన తన మనంబునకుం
గొరులకు నగి సేయకునికి
నరాయణుమ్ నరుమా ధర్మవిజయులెల్లన్.
(మహాభారతము.)

శ్రీ రౌద్ర నామ సం. చైత్ర శుద్ధ చవితి
గురువారం

పరిశ్రమలు: రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికోసం ప్రభుత్వం వారు తీసుకుంటున్న చర్యలని వివరించారు. ప్రస్తుతం ఇక్కడ అయిన పెట్టుబడి (ఉత్పత్తికి పనికి వచ్చేది) రు 1272 కోటి ఉంటే అది కొన్ని సంవత్సరాలలో రు 5500 కోటి. అవగలదని ఆయన అన్నారు. విశాఖపట్నం ఉక్కు కర్మాగారం, కాకినాడ ఎరువుల ఫాక్టరీ మొదలయినవి పనిచెయ్యటం మొదలుపెట్టిన తరువాత ఇది జరుగుతుందని భావించాలి. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకబడిన రాష్ట్రం కిందనే పరిగణింపబడుతూ వచ్చింది. ముఖ్యమంత్రి సూచించినట్లు అభివృద్ధి జరిగితే సంతోషించదగిన విషయమే. ధనానికి సంబంధించిన వివరాలు ఇలాగ ఉండగా పెట్టుబడి చేయించదలచిన వారికి ప్రోత్సాహం ఇచ్చే చర్యలని గురించి కూడా డా. చెన్నారెడ్డి కొన్ని వివరణలు ఇచ్చారు. చిన్న మొత్తాలు పెట్టుబడి చేసే వారికి నిబంధనల ఇబ్బందులు తగ్గించే ప్రయత్నం జరుగుతుందని ఆయన అన్నారు. పెద్ద మొత్తాల విషయంలో కూడా ఆలస్యం లేకుండా చూసేందుకు ఏర్పాటులు జరగగలవని డా. చెన్నారెడ్డి అన్నారు. జనతా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ ఫెర్నాండెస్ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి చేసిన సూచనలని గురించి ముఖ్యమంత్రి వివరించారు; ఈ సూచనల విషయమయి కేంద్రం త్వరలో ఒక నిర్ణయం తీసుకోనగలదని తాము ఎదురు చూస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం సబ్సిడీలు, వనరుల వినియోగం, స్వచ్ఛంద ఋణం, చందాలు, రాష్ట్రం విద్యుత్ మండలికి కనీసపు ఛార్జీలు వగయిరాలని పరిశ్రమలకి దోహదం కలిగించే విధంగా సవరించగలమని ఆయన అన్నారు. అమ్మకం పన్నుతోబాటు వసూలు అయ్యే వడ్డీ లేని అప్పులు లభించగల అవకాశం ఉండగందని ఆయన ప్రకటించారు. ప్రపంచంలో వివిధ ప్రదేశాలలో ఉండే ఆంధ్రులు తమ రాష్ట్రంలో పెట్టుబడి చెయ్యటానికి సిద్ధంగా ఉన్నారని డా. చెన్నారెడ్డి వెల్లడించటం గమనీయం. విదేశాలలో ఉండే ఇటువంటివారికోసం ఒక కార్పొరేషను ప్రత్యేకంగా అవతరించవచ్చు. విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం పని చురుకుగా జరిగే దుకు తగిన చర్యలు తీసుకొనబడుతున్నాయిట కృష్ణదేవిపేటలో అల్యూమినియా కర్మాగారం రష్యా సహకారంతో రావచ్చుట అల్యూమినియం పరిశ్రమలకి విద్యుచ్ఛక్తి ముడిపదార్థం కింద పరిగణింపబడుతుంది. కనుక ఈ కర్మాగారంకోసం ఒక పెద్ద జనరేటరు నెలకొల్పటం అవసరం అవుతుందని డా. చెన్నారెడ్డి సూచించారు. అయితే ప్రాజెక్టు మొదలు కావటానికి కరెంటు సరఫరా పరిస్థితి మెరుగుపడాలని ఆయన అంగీకరించారు. 1969లో ప్రత్యేకవేటు, ప్రభుత్వ రంగం వివాదం తీవ్రంగా చెలరేగిన సందర్భంలోనే గోవాలోని జువారీ ఎరువుల కర్మాగారానికి అనుమతి వచ్చింది. బిర్లాలచేత నిర్వహింపబడే ఈ సంస్థ కాకినాడలో రు 300 కోటి. ఎరువుల కర్మాగారంలో పెట్టుబడి దయ్యే వచ్చునని తెలుస్తోంది. మొత్తం మీద రాష్ట్రంలో జరుగవలసిన పరిశ్రమల అభివృద్ధి చాలానే ఉంది. అధికారంలో ఉన్నవారు దీనిని ఎంత ప్రోత్సాహిస్తే అంత మంచిదని ఒప్పుకోనివారు ఉండరు. ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి సూచించినవన్నీ అతి త్వరలో నిజం కాగలవని ఆశించాలి. అభివృద్ధి రాష్ట్రంలో అన్ని జిల్లాలకి విస్తరించటమూ అవసరమే.

ఆంధ్రప్రదేశ్‌లో వైద్య సదుపాయాలు

"ఆంధ్రప్రదేశ్‌లో వైద్య సదుపాయాలు ఎంతో అభివృద్ధి చెందినవన్నట్లు డా. చెన్నారెడ్డి మంత్రివర్గం రెండు సంవత్సరాలు నిండిన సందర్భంలో ప్రసారం చేసిన వ్యాసం వాస్తవ విరుద్ధంగానూ పాఠకులను తప్పుత్రోవన పట్టించేదిగా వున్నది. (ఒక విశేషం— ఆంధ్రజ్యోతి 6.380)

మొదలియార్ కమిటీ బోర్డు కమిటీలు వంటి నిపుణుల సంతోషాన్నీ బడ్జెట్‌లో కనీసం పది శాతం వైద్య ఆరోగ్య శాఖకు కేటాయించాలని విజ్ఞప్తి చేశాయి. వాటిని దొరతనవారు మాదించారు. అయితే అది ఆచరణలో సఫలం శాతానికి మించి లేదేనాడు కూడా. ఈ శాతాన్ని 1978—79లో ప్రణాళికా వ్యయం రు. 64.016 లక్షల మంది 1980—81 బడ్జెట్‌లో రు. 52.—580 లక్షలకి దిగజారింది. ఇక కుటుంబ సంక్షేమానికి కేటాయించిన రు. 90.922 లక్షల మంది రు. 89.822 లక్షలకి జారిపోయింది.

ఇక రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులలోని వైద్యుల సంఖ్యగానీ ఆసుపత్రులలో పడకల సంఖ్యగానీ ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుండీ ఎదుగూ—బొదుగూ లేకుండా మిగిలిపోయింది. మన పొరుగున నున్న తమిళనాడు జనాభాలో మనకన్నా తక్కువ. కేరళ మన జనాభాలో సగం కూడా లేదు. అయినా ఆ రాష్ట్రాలలో వరుసగా 11 వేలు 7 వేలకు పైగా వైద్యులు రాష్ట్ర సర్వీసుల్లో నున్నారు. మన రాష్ట్రంలో మాత్రం నాలుగు వేలు కూడా లేరు. ఇక ఆసుపత్రులలో పడకలు దేశంలో ప్రతి లక్షమంది జనాభాకు 70 ఉంటే మన రాష్ట్రంలో 50 కూడా లేకపోవడం శోచనీయం. గత రెండేండ్లుగా 23 120 నుండి పడకల సంఖ్య 23 392కి పెరగడం ఎంత గొప్పగా ఈ వ్యాసంలో చిత్రించడం పోస్పేస్తడం. ఇది వైద్య శాఖపై దొరతనంవారికున్న శ్రద్ధ.

ఇక కింగ్‌కోఠిలో వో అత్యున్నత వైద్య శాలను వెంకల్పడం నిజాం, ఆంధ్రోదయ అనువత్రిని రాష్ట్ర ప్రభుత్వ ఆదీనంలో నికి తీసుకొనడం భాగ్యనగరిలో తదితర అస్పత్రులు పెరగడం, వంటి వాటిని గురించి దొరతనంవారింతగా చెప్పుకోవలసిన అవసరంలేదు. మన రాష్ట్రంలో వైద్య సౌకర్యాలకే అంతంత మాత్రం. ఆ కొద్ది గొప్పని కూడా వైద్యరాహిత్యమున తుడిచేయాలి. కోట్లాది రూపాయలను వెచ్చించి ఒక్క రాజధాని ప్రాంతాన్నుంచి పద్దివర్షాలు అదితర యూపత్తు రాష్ట్రమునకు నిర్లక్ష్యం చేయడం ఏవిధమైన సమర్థనీయమైనది విరుద్ధం. ఫీవర్ ఆసుపత్రి మాసపత్రికవారుం చికిత్స, క్షయ చికిత్స, కార్మిక బీమా పథకం ఆసుపత్రులు, కాస్పత్రులు ఆసుపత్రి తదితర అనేకశాఖల వైద్యశాలలు ఒక్క వైద్యరాజధానిలో, పరిమితమయిపోయాయి. పైగా కేంద్ర, రాష్ట్ర విధులు పోరు, దాక్ఫెల్లరు ప్రపంచ ఆరోగ్య సంస్థ నిధులన్నీ వాటికేగాని రాష్ట్రంలో మారే ప్రాంతానికి రావడంలేదు. ఈ అనాదరం కూడా కొంత మారాలి.

కేంద్ర సర్వీసుల్లోనూ, మెజారిటీ రాష్ట్రాల్లోనూ ప్రభుత్వ వైద్యుల ప్రైవేటు ప్రాక్టీసు నిషేధం. మన రాష్ట్రంలో కూడా దీన్ని ప్రవేశపెటాలని అటు ప్రజలు— ఇటు వైద్యులు కూడా చిరకాలంగా కోరుతున్నారు. ఇటీవల మన రాష్ట్రంలోనే జరిగిన ప్రభుత్వ వైద్యుల సమ్మెలో కూడా వారు దీన్ని డిమాండ్ చేశారు. కానీ దీన్ని అమలు జరపడానికి దొరతనంవారు కించిత్తు కూడా ప్రయత్నం చేయకపోవడం శోచనీయం. ఇది అమలు జరిగిననాడే ఉన్న కొది సౌకర్యాలైనా ప్రభుత్వ ఆసుపత్రులలో పేదవారికందుతాయి. అంతేగాని తుక్కు వాగ్దానాలు— శూన్య హస్తాలతో కాలం వెళ్లబుచ్చడం నిష్ప్రయోజనం కాగలదు.

ఇక మన రాష్ట్ర ఉన్నంతగా వైద్యులలో నిరుద్యోగం మరెక్కడా లేదు. ఆంధ్రప్రదేశ్‌కి ఎం. బి. బి. ఎస్. వారే గాక, ఎం. డి., ఎం. ఎస్. వంటి ఉన్నత వైద్య విద్య పూర్తిచేసినవారు 5 వేలకు పైగా నిరుద్యోగులుగా ఉన్నారు. అందువల్లనే మన వారు కడుపు చేతో పట్టుకొని అస్సాం, నేపాలులు వంటి ఎడారుల గాక, అమెరికా, బ్రిటన్, ఇరాక్, ఇరాన్, జాంబియా, నైజీరియా, అల్జీరియా, బెహరీన్, సౌదీ అరేబియా వంటి పరదేశాలకూడా పరుగులెత్తవలసి వస్తున్నది. జర్నల్ ఆఫ్ అమెరికా మెడికల్ అసోసియేషన్ ప్రకారం అమెరికాలో పని చేస్తున్న విదేశీ వైద్యులు అధికంగా వచ్చింది ఫిలిప్పీన్స్ నుండి. ఆ తరువాత ద్వితీయస్థానం గుంటూరు వైద్య కళాశాలది.

అదేమంటే వైద్యులు గ్రామీణ ప్రాంతాలకు పోవాల్సిన ప్రత్యేకపరిస్థితిని గౌరవ గ్రామీణ వైద్యుల పథకాన్ని ప్రవేశపెట్టామని ప్రగల్భాలు. గ్రామీణ ప్రాంతాలలో ఉద్యోగాలిచ్చి వైద్యులను నియమించామనండి. దొరతనంవారిని ఎన్ని వేల మందికిస్తే అన్ని వేల మందికి అందజేయగలమని సవాలు చేస్తున్నాం.

1979వ సంవత్సరాన్ని అంతర్జాతీయ బాలల సంవత్సరంగా ఎంతో బాలల ఆరోగ్యాన్ని గూర్చి శ్రద్ధవహించామని డాబులు పలకడం. మన రాష్ట్రములో పుట్టిన ప్రతి వెయ్యిమంది బిడ్డల్లోనూ 134 మంది కన్నుమూస్తున్నారనే నిష్పులంటి నిజాన్ని కాదంటారా? నూటికి డెబ్బయి ప్రసవాలకు మంత్రసానుల సాయం కూడా లేకపోవడాన్ని విస్మరిస్తారా? రంగం వచ్చి చచ్చిపోయే వారిలో సగానికక్కూడా వైద్య సహాయం దొరక పోవడాన్ని కాదనగలరా? మీటిన్నింటికీ ఏలినవారు సమాధానం చెప్పారి.

ఇక రాష్ట్రంలో నున్న వైద్య విద్యా సౌకర్యాలు మెరుగుకాకపోగా, నానాటికీ తరిగిపోతున్నాయి. గత 5 సంవత్సరాలుగా ఎం. డి., ఎం. ఎస్. సీట్ల సంఖ్య 140 తగ్గిపోయాయి. గుంటూరు వైద్య కళాశాలలో అనాటమీ, పాథాలజీ, ఆనస్థీషియాలజీ, పీడియాట్రిక్ సర్జరీ, మెడిసిన్ వంటి శాఖలలో పదిమంది ప్రొఫెసర్లు లేకుండానే ఏండ్లు గడుస్తూంటే కాకినాడ వైద్యకళాశాల గత అర్ధ శతాబ్దిగా ప్రిన్సిపాలే లేరు. మన రాష్ట్రంలోని వైద్యకళాశాలల పరిశోధనాలయాలు దేనికీ నోచుకోని నిత్యావసరమైన యుల్ట్రాసౌండ్ అల్కర్రాల్ అనేది కొనడానికి దాత్రాన్ని దాటిపోయింది. మనరాష్ట్రంలో ఏ ఆసుపత్రిలోనూ రేడియోగ్రాఫర్ ఐసోటోపులుగానీ, డయాలసిస్‌గానీ మన్నుకూడా కానరావు.

మన రాష్ట్రవాసులకి ఈ శాఖపై తప్పనిసరా నమ్మకాలు లేవు. రెవెన్యూ, పంచాయితీరాజ్య, సి. డబ్ల్యు. డి. భవనాలు, రహదారులు, వ్యవసాయం, ఎక్సైజు, ఆర్థిక తదితర శాఖలు దొరకనివారు ఆంగ్ల,వైద్య శాఖను చేపడతారు. అందువల్ల వారికి మంత్రివర్గ సమావేశంలో వారి వాణి అంతగా వినపడదు. కేవలం ఆ శాఖల ని ఉద్యోగుల బదిలీలు, ప్రమోషనుల పరకే వారి శక్తి పరిమితం. అభివృద్ధికి అవలు నిధులేనాడూ ఉండవు. గనుక ఇది ఈనాటి వైద్యరంగం పరిస్థితి. మన రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి— దొరతనం వారి ఎక్సర్థంలో మారు రావాలి.

— ఈ శాఖ ఆదాయం లేకుండా కేవలం వ్యయం చేసే శాఖగా పరిగణించి దీన్ని ప్రజా సేవా శాఖగా, జనం ఆరోగ్యాలను పరిరక్షించే ప్రాణావర శాఖగా పరిగణించాలి. అంతేగాని వాస్తవ విరుద్ధ ప్రగల్భాలు నమికితే ప్రయోజనం పూజ్యం.

డాక్టరు యలమంచిలి శివాజీ.

అరణ్య కాండ

యామిజాల పద్మనాభస్వామి

49 వ వర్గ

త్రిదు లోపకే విఖ్యాతం
యది భర్తార మిచ్ఛసి
మా మాశ్రయు వరారోహ
తవాహం సదృశః పతిః 10

సుందరీ ముల్లోకాలలో ప్రకృతి డైన భర్త కావాలంటావా నన్ను చేపటు నిజంగా నీకు తగిన మగడను నేనే.....

మాం భజస్వ చిరాయత్వం
అహం శ్లాఘ్యః స్త్రియ స్త్రవ
నైవ చాహం క్వచిద్భార్యే
కరిష్యే తవ విప్రియమ్ 11

యావజ్జీవం నీ ప్రేమను సఫలంచేస్తూ నీ అమోదమును పదిపరుస్తూ ఉంటాను. నను నువ్వు మెచ్చుకునేటు ప్రవర్తిస్తూ ఉంటాను. నీ అవస్థలేవీ నీకు లవలేశమైనా అపకారం చెయ్యను. కనుక నన్ను చేపటు కల్యాణి!

త్యజ్య తాం మానుటభావో
మయి భావః ప్రణేయతాం
రాజ్యాన్ముక్త మసిద్ధార్థ
రామం పరిమితాయువమ్ 12

కైర్మన్నై రకురుకాసి
మూఢే! పండిత మానిని!

ఆదుర్బల మానవుడి మీద ఇక ఆశ వదులుకో! పర్వతమైన నీ మనస్సు నాపై ఉంచు. నీ మంచికి చెప్తున్నాను. రాజ్యము, కోరికలు తీర్చలేని అల్పజీవి ఆ రాముడు ఆలోచి దుర్బలుణ్ణి ప్రేమిస్తూన్నావు, ఎంత మూర్ఖురాలవు నువ్వు!

(సశేషం)

ఉగాదినాడు ముఖ్యమంత్రిచే సత్కారాలు పొందుతున్న వేద పండితులు.

ఆప్షన్ స్థాన్ సమస్యకు రాజకీయ పరిష్కారం: పి. వి.

బాన్, మార్చి 18:

అఫ్ఘనిస్తాన్‌లో జరుగుతున్న సంఘర్షణకు రాజకీయపరమైన పరిష్కారం కనుగొనడం అవసరమని భారత విదేశాంగమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు విజ్ఞప్తి చేశారు. ఆఫ్ఘనిస్తాన్ స్వతంత్ర, విబంధ రాజ్యంగా కొనసాగడం అవసరమని పరాయి దేశాలు ఆదేశ వ్యవహారాల్లో జోక్యం చేసుకోరాదని ఆయన ఒక పత్రికా ప్రకటనలో కోరారు. నైరుతి ఆసియాలో ఆగ్నరాజ్యం మధ్య పోటీని కూడా ఆయన వ్యతిరేకించారు.

జర్మన్ విదేశాంగమంత్రి శ్రీ హన్స్‌డిట్రిచ్ గెన్‌షన్ తన గౌరవార్థం ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ ఆఫ్ఘనిస్థానాలో వల్ల ప్రచన్నయుద్ధం భారతదేశం దుంగిటకు వ్యాపించిందని శ్రీ నరసింహారావు అన్నారు. ఉద్రిక్తత సడలింపు ఇప్పటి తక్షణ అవసరత అని, ప్రాంత రాజ్యాలకు ఆయుధ సరఫరా ఉద్రిక్తతకు దోహదం చేస్తుందని ఆయన చెప్పారు.

భారత విదేశాంగమంత్రి పశ్చిమ జర్మనీ రాజధాని బాన్ సందర్శన సందర్భంగా జరిగిన చర్చల్లో ఉభయ దేశాల మధ్య ఆర్థిక సంబంధాల గురించి కూడా ప్రస్తావనకు వచ్చింది. సంబంధాలు పటిష్టం చేసుకోవాలని కూడా ఉభయ పక్షాలు అంగీకరించారు.

పాకిస్తాన్‌కు పశ్చిమ జర్మనీ ఆయుధ సరఫరా గురించి కూడా చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరా చేయబోవని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ప్రకటించినందున ఆ అంశాన్ని గురించి తరచి అడగలేదని శ్రీ నరసింహారావు విలేకరులకు చెప్పారు. పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయం మాత్రం పశ్చిమ జర్మనీ అందజేయబోతున్నదని ఆయన అన్నారు.

దేశంలో పెట్రోల్ ధరలు పెరిగే సూచన

న్యూఢిల్లీ, మార్చి 18:

దేశంలో పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరిగే అవకాశం లేకపోలేదని పెట్రోలియం శాఖామంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ సోమవారంనాడు లోక్‌సభలో చెప్పారు. దిగుమతి చేసుకుంటున్న క్రూడాయిల్ పెట్రోలియం ఉత్పత్తుల ధరలు 1979 నవంబరు మాసాల్లో వాటి ఎక్కువగా పెరగడం వల్ల మనం చెల్లించవలసిన మొత్తం ఎంత పెరిగిపోయిందని శ్రీ పాటిల్ తెలిపారు. ఈ ఏడాది ఈ దిగుమతులకు సవరించిన మొత్తం అయిదు వేల కోట్ల రూపాయల ఖర్చు చేయవలసి వస్తుంది.

హైస్పీడ్ డీజిల్, కిరోసిన్ అదనంగా సరఫరా చేయవలసిందిగా రాష్ట్రాలు కోరుతూ వచ్చాయని శ్రీ పాటిల్ చెప్పారు.

రు 60 వేల ఎర్ర చందనం పట్టివేత

రాజంపేట, మార్చి 19:

ప్రభుత్వ అడవుల నుండి దొంగతనంగా చేర వేయబడి యుచుకు 25 కి. మీ. స్థరమునున్నున్న గాలెం గ్రామ పరిసర ప్రాంతము పొలాలలో దాచి యుంచిన రు 60 వేలిలువ చేసే 98 ఎర్రచందనపు కొయ్యలను కోడూరు ఫారెస్ రేంజి అధికారులు శ్రీ బి. నాగేంద్రుడు ఫారెస్టరు శ్రీ సి. ఎల్. నరసింహారెడ్డి వారి సిబ్బంది యిటీవల దాడి జరిపి పట్టుకున్నారు. సేకరణ దర్యాప్తు జరుపు తున్నారు. ఈ ప్రాంతములో గత నెలలో రెండు పర్యాయములు దాడులు జరిపి లక్షా యాభైవేల రూపాయలు గల ఎర్రచందనము కొయ్యలు స్వాధీనపరచుకొని వాటిని చేరవేయు టానికి ఉపయోగించిన లారీని కూడా స్వాధీనపరచుకుని విచారణ జరిపి వివరములు విడిచినవే.

ఉద్యోగాల మభ్య పెట్టిన వ్యక్తి అరెస్టు

కదిరి, మార్చి 19:

కదిరి బైపాస్ రోడు సంబంధించి ఒకమేదస్సు అలుకు తీసుకొని దానికి పారిజన గిరిజనులు క్రిస్టియన్ అదిమవాస అభివృద్ధి సంస్థ (రిజిస్టర్డు) బోర్డు తగిలించి నిరుద్యోగులైన యువతీ యువకులకు ఉద్యోగాలు కలిపిస్తానని బలిసిన వర్గాలకు పారిజన గిరిజనులకు ఆర్థిక ఉపాధి కలిపిస్తానని గ్రామాల ప్రజలను నిరుద్యోగులను మభ్యపెట్టి సభ్యత్వ రుసుమని మరికొంత డబ్బులు వసూలు చేస్తున్న ఒక ముఠా నాయకుడుగా భావించ బడుతున్న శ్రీ దేవదాస్ అను వ్యక్తిని ప్రజలను వంచిస్తున్నాడని నెలంత కదిరి సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. వి. రమణ అరెస్టు చేశారు. పటవంలో ఒక ఆఫీసు తెరిచి యీ ముఠా సభ్యులంతా గ్రామాలు తిరిగి ప్రజలకు చేసే ఆశలు కలించి డబులు వసూలుచేయడం గత రెండు మాసాలుగా గమనించ బడ్డది. పైగా ఏరు అడిగిన వారికల్లా ఉద్యోగిస్తామంటూ అందుకై కొంత డబ్బు డిపాజిట్ చేయమంటూ నన్ను చెప్తూ ప్రజలను మోసగించడం జరుగుతున్నదని గుర్తించి అరెస్టు చేశారు. కేసు పోలీసు దర్యాప్తులో వున్నది.

హైదరాబాద్ టి.వి.

20-3-80 గురువారం

యువవాణి దక్షిణమండల విలు విద్య పోటీలు, వయోజన విద్య, రాగమాలిక— లలిత సంగీతం, టి. వి. న్యూస్ రీడర్ సైన్సు, హిందీ కార్యక్రమం — రాజేంద్ర కుమార్, [illegible]

మాడుతోంది సమస్య

(శం తింది మోపూరి వవస్థ వంశీ వారందరికీ ఒక నెలంతా పాటు ఆంధ్ర సత్రిక సంపులామ. ఆకర్షణీయబట్టి విజయవాడ—హైదరాబాదు ఎడిషన్‌లలో ఏదో ఒకటి వంపగలమని. శం మధ్య పోస్టు కార్డులపైన మాత్రమే వ్రాసి పంపవలెనని.

తం రాజుపల్లె

మోపూరిల కొన్నివందల మంది విద్యార్థులు ఉన్నారు. వారి బడికి భవనం లేదు.

కె. రామముబ్బన్న, శర్ కె. పాండు రంగయ్య, పిటంరాజుపల్లె, బాలాజీ పల్లె పోను ఎవుకొండ తాలూకా(గుంటూరు)

చెన్నకొత్తపల్లి

ఇక్కడ మరుగుదొడ్డి సౌకర్యంలేదు.

కె. హరిహరనాథ్‌రావు, కె. అదినారాయణరావు కుమారుడు చెన్నకొత్తపల్లి ధర్మవరం తాలూకా (అనంతపురం)

తాండూరు

జనాభా 5000. మూపూరికి రక్షిత నీటిమరవరా పథకం ఉంది. కాని నీరు రావు.

యం. డి. ఇక్బాల్ ఖరేషి సి. ఎస్. ఎస్. తాండూరు (ఆ బ్రబ) 504272

పోలీసు విధానమేనా?

ఆర్యా! మిజ మేనేజ్ ఫ్రంట్ అధిపతి శ్రీ లాల్ డెంగా మీద ఉన్న క్రిమినల్ ద్రోహం కేసులన్నీ ఉపసంహరించాలని ప్రధాన మంత్రి శ్రీమతి గాంధి ఆదేశించారు. (టబ్లుమ్స్ ఆఫ్ ఇండియా 1—2—1980)

శ్రీ మిజ తాను ఒక భారతీయుడనని అనుకోరు. తమ రాష్ట్రం భారతీయ రాష్ట్రం అని అంగీకరించరు. బంగ్లాదేష్, చీనా, పాకిస్తాన్ పరోక్షంగా రహస్యంగా సొంత పేరిని నిలపటానికి ప్రయత్నించేవారు.

ఇటువంటి పనిపిని శాంతింపచెయ్యాలనే విధానం అప్పటి హిట్లర్‌ని మచ్చిక చేసుకోవాలనే ఛాంబర్‌లేన్ విధానం వంటిది. హిట్లర్ చివరికి ఎందరి అసువులనో బలిగొన్నాడు.

పదా జీరత్‌లాల్ చందూలాల్ బాల్, గౌరవ కోశాధికారి, భారత కల్యాణ్‌సంఘ్ 185, వాలేశ్వర్ రోడ్, తీన్‌బత్తీ, బొంబాయి—400006.

—:o:—

కొత్త బస్ రూట్లు ప్రారంభం

పామ్మకొండ, మార్చి 18:

ఉగాదిపండుగలోజున పలెపలెకు బస్సు పథకం క్రింద రోడ్ రవాణాసంస్థ వరంగల్ డివిజన్‌వారు పాలుపర్తికొండ నుండి దేవస్థానపేటకు బస్ ప్రారంభించారు.

దేవస్థానపేట బస్సుకు శాసనసభ్యుడు శ్రీ మాదెర జగన్నాథం ప్రారంభోత్సవంచేశారు. ఈ సందర్భంగా మా ఊరుకూ బస్సులు గ్రామాలలో పర్యటించాలనీ, రోడ్డు బాగు చేసుకోవాలనీ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

శ్రీ సి. బి. కవయ డివిజనల్ మేనేజర్ (వరంగల్) స్వాగతం పలుకుతూ మా ఊరుకూ బస్సు సౌకర్యం ప్రజలు సహకరించాలని కోరారు. బస్సులకు రాబడి పెరగాలని ప్రజలను కోరారు.

ఇదేరోజున వరంగల్ జిలాలో బీరగూడ, జక్కన్నపేట, అబ్బాపురం రాజుపల్లి, గ్రామాలలో బస్సులు ప్రారంభించారు. ఈ బస్సుల వలన 25 గ్రామాల [illegible] సౌకర్యం కలిగింది.

దినఫలం

20-3-80 గురువారం

శక సం. 1901 ఫాల్గుణం— 30

మేషం : ఆరోగ్య లోపం కనిపిస్తుంది. ఆయువోజుకు ఏ మాత్రం లోపం రాదు. ప్రయాణం చేయవలసివస్తుంది. మనశ్శాంతి ఒత్తిడి ఉంటుంది. ఉద్యోగ పత్రులు సామాన్యంగా సాగుతాయి.

వృషభం : నూతన వ్యవహారాలు బాగుంటాయి. క్రొత్త వారితో పరిచయం మేర్పడగలదు. తీర్థయాత్రలు గూర్చిన ఆలోచన లుండగలవు. ద్రవ్యాదాయం గలదినం.

మిథునం : వ్యవసాయ రంగానమార్పులు చేయవలసివస్తుంది. గృహ విషయంలో, మార్పులు చేయవలసి వచ్చును. సాటివారి పోటీ హెచ్చుగలదినం. వ్యతిరేకమైన వార్తలు వింటారు.

కర్కాటకం : నూతన వ్యవహారాలు జరుగుతాయి. ముఖ్యమిత్రులను కలిసి కోవటం జరుగుతుంది. కలహరంగంలో చర్చలు జరుపగలరు. రాజకీయ వాదులకు పంచి పనితాలుండగలవు.

సింహం : మిత్రుల సహాయం లభిస్తుంది. ఆరోగ్యలోపంవలన అవుషధ సేవ జేయవలసి వస్తుంది. విలాస వస్తు సేకరణకు అవకాశం గలదు.

కన్య : సాహిత్య కలారంగాల్లో మీ కషి రాణిస్తుంది. ఇంటిలో వస్తువులుపోయే అవకాశమున్నది. జాగ్రత్త. ఇరుగు పొరుగు గొడవలుండగలవు. సుఖశాంతులు లోపించ గలదినం.

తుల : అనుకూల వార్తలు వింటారు. నూతన వ్యవహారాలు భావిస్తారు. మీద కాళ్లేపాలోళ్లు పాల్గొంటారు. సాహసిక వ్యవహారాల్లో నష్టం సంభవిస్తుందేమో! గమనించి మెలగండి.

వృశ్చికం : ప్రయాణం చేయవలసి వస్తుంది. కోరు వ్యవహారాలు మీకు అనుకూలంగా ఉండగలవు. వాహన ప్రమాదం మాచించు గ్రహస్థితియున్నది. ప్రయాణంలో జాగ్రత్త అవసరం.

ధనుస్సు : వ్యాపారంలో లాభముంటుంది. ఉద్యోగసుకూలత గలదు. ద్రవ్యాదాయ ముంటుంది. కళారంగంలో పేరు తెచ్చుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

మకరం : సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. నూతన మిత్రులు చేరుతారు. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ప్రయాణ చేయవలసి వస్తుంది. రాబడాయకమే. క్రీడారంగ అనుభవం సంతోషగుందినం.

కుంభం : అన్ని వ్యవహారాల్లో పరిస్థితి సామాన్యం. రచయితలకు ప్రోత్సాహకరమైన అవకాశాలుండగలవు. ఉద్యోగస్థులకు అధికారుల ఆదరణలభించగలదు.

మీనం : ఆరోగ్యలోపంకలదు. సంభాషణల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార వ్యవహారాలు గత్తులలో సామాన్య పరిస్థితి. వాహన ప్రమాదం మాచించే గ్రహస్థితి గలదు. ప్రయాణంలో జాగ్రత్త అవసరం.

విశ్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి.

లేఖలు

పేదలకు గుర్తింపులేని పంచదార పంపిణీ

ఆర్యా! ఆకివీడు గ్రామములో అనేక కార్డులు ఇవ్వబడ్డాయి. అయితే మనకు అట్టి కార్డులను ఏ, బి, సి, డి, అని విభజించబడ్డాయి. అదాయము ఎక్కువగా వచ్చు "ఏ" కార్డులకు 4 తేదీలు, అది తక్కువ ఆదాయం వచ్చు పేదవాని "బి" కార్డులకు ఆకివీడు పంచదార పంపిణీ చేయడమైనది.

ఉద్యోగులకి 4 కే. జి. ఇస్తున్నారు. పిల్లలుండే పేదవానికి ఆకివీడు పంచదార ఇవ్వడం ఎంతవరకు సమంజసము? పిరుపేదలకు నష్టాయం అంటే ఇదేగా? ఆకివీడు పంచదార కోసం పేదవారు ఒకరోజు పనిమాని క్యూలో నిలబడాలా? వెంటనే పంచదార పంపిణీ విధానం మార్చి పేదలకు న్యాయం చేకూర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

బి. బంగారయ్య, ఆకివీడు—534235.

రోడ్ సమస్య

ఆర్యా! రామచంద్రరావు పేట, అల్లూరి సీతారామరాజు సెంటర్ చివర వీధికి కొత్త గా కరంటు సౌకర్యంవచ్చింది. వీధి దీపాలు కొన్నిదినాలు వెలిగి ఆరిపోయాయి. అధికారులకి మనవి చేసుకున్నా మా ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాని నత్త నడకలో సాగుతున్నాయి. చల్లపత్యకీర్తి, స్త్రీ సమాజం రోడ్, రామచంద్రరావుపేట, ఏలూరు.

స్థితి మెరుగువరచాలి

ఆర్యా! 10 వ తరగతి పబ్లిక్ పరీక్ష పేపర్లు దిద్దుటకు వచ్చు ఎగ్జామినర్ల స్థితిని మెరుగువరచవలసిన దిగా పెక్కుమార్లు విజ్ఞప్తి చేశాము. పరీక్ష నిర్వహణాధికారిగా, విద్యాశాఖా మాత్యులవారికి వినతి పత్రాలు పెక్కుమార్లు సమర్పించినా కూడా వారి మెరక ఆలకించిన పాపానపోలేదు. పరీక్ష పేపర్లు దిద్దుటకుగాను స్పాటు వాల్యుయేషన్ సెంటరులో నివశించు దినాలకు కనీసము దినమునకు దిన భత్యము 10 రూ. చొప్పునను, పేపరుకు ఒక రూపాయి చొప్పునను రెమ్యునరేషన్‌ను పెంచవలసినదిగా కోరుచున్నాము. ఈ రేటు ప్రకారము పక్క రాష్ట్రాలు కూడా ఉపాధ్యాయులకిస్తుండగా మన ప్రభుత్వము ఈ సౌకర్యమును కల్గించకపోవుట మిగుల శోచనీయము. వస్తు తము దినభత్యము 8 రూ. చొప్పునను, పేపరుకు అరవై ఐదుపైసల చొప్పునను ఇస్తున్నారు. ప్రతి ఉపాధ్యాయుడు 11 దినాలకుగాను 350 పేపర్లు వాల్యు చేయగా వారికి ఒక్కొక్కరికి 227.50 రూ. లు ముట్టుతున్నవి. మార్చినెలలో జరుగు పరీక్షలకుగాను 4000 మంది ఉపాధ్యాయులకుగాను పేపరు రెమ్యునరేషన్ క్రింద 9,10,000 [illegible] దినభత్యము క్రింద

ప్రాంతీయ అభివృద్ధి మండలుల కొనసాగింపు

(1 వ పేజీ తరువాయి)

అన్నారు.

1974 లో ఆరు మాత్రం సభకం ఏర్పడ్డ ప్రాంతీయ ప్రణాళిక అభివృద్ధి మండలులు లక్ష్యాలు వ్యతిరేకించాయని మండలిలేకుండా లక్ష్యాలు ఎలా సాధిస్తారని జనతాపార్టీ వాయిదాడు శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి ప్రశ్నించారు. తాము ఆ మండలిలో సభ్యులమని అయితే మండలి పని చేయడం లేదని జైపాల్ రెడ్డి పేర్కొన్నారు.

మండలులు పని చేస్తున్నాయని, అవి సమావేశమవుతున్నాయా లేదో తెలియదని, ఆర్థిక మంత్రి శ్రీ రాజారామ్ అన్నారు. నీటి కొనసాగింపు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునేదే గా వాటి కొనసాగింపు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించాలి సాధించిందని మంత్రి అన్నారు. రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో నీటి పారుదల నిమిత్తం మిగిలిన మొత్తం 10 శాతం అంటే రూ. 16 కోట్లు మాత్రమే అదిన ప్రాంతాల అభివృద్ధికోసం కేటాయించినట్లు శ్రీ రాజారామ్ వివరించారు. ఆ నిధులతో మండలులు తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయని అయిన అన్నారు. శ్రీ జైపాల్ రెడ్డి: మండలులు లేవు. అధ్యక్షులు మాత్రం ఆరగిస్తున్నారు.

తాము ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళిక మండలి సభ్యులమని అవి పని చేయడం లేదని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎం. హన్మంతరావు అన్నారు. అభివృద్ధి కుంటుపడింది ఆ నిధులను అధ్యక్షులపై ఖర్చు పెడుతున్నారని ఆయన విమర్శించారు.

ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళిక మండలుల కొనసాగింపునకు కేంద్రం ఆమోదిస్తుందని ఇంకా సమయం వుందని ఆర్థిక మంత్రి అన్నారు. కేంద్రమంత్రి ప్రకటన సహాయం అందనప్పుడు వాటి కొనసాగింపు గురించి నోక చేస్తారని ఆయన అన్నారు.

అధ్యక్షులకోసం రూ. 16 కోట్లు అవసరమని కాదంటే వారికి మంత్రి పదవులు యివ్వడానికే మంత్రిత్వాన్ని విస్తరించుకొందని శ్రీ జైపాల్‌రెడ్డి సూచించారు.

మండలులకు కేటాయించిన నిధులు వారు నిరోధించబడిన ఆర్థిక సంవత్సరంలో వ్యయం సరఫరపోతే అవి రద్దు కాగలవని అంటే అందుకు సంబంధించిన పథకాలు తర్వాత సంవత్సరంలో కొనసాగించుకోడానికి అనుమతి ఫండ్‌చ్చని శ్రీ సి. హెచ్. విద్యాసాగర్‌రెడ్డి(కమ్యూనిస్టు) ప్రశ్నకు ఆర్థికమంత్రి జవాబిచ్చారు.

శే కేటాయించిన నిధులలో 10 శాతం అధ్యక్షులపై వ్యయపరిస్తే ఎలాగని శ్రీ పూల సుబ్బయ్య ప్రశ్నించారు.

ప్రత్యేక నిధులు సమకూర్చడానికి ఏమి చర్యలు గైకొంటున్నారని జనతాపార్టీ ఉపనాయకుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు అడిగారు.

అందుకు చర్యలు గైకొనబడుతున్నాయని ప్రాంతీయ సంఘాలు మూడు వుండాలా లేక వెనుకబడిన ప్రాంతాలన్నిటికీ ఒకే మండలి ఉండాలా అనే విషయం యోచిస్తున్నట్లు తానేల గడ చెప్పానని శ్రీ రాజారామ్‌తెల్పారు.

ఈ మండలులు రాష్ట్రపతి ఉత్తర్వుల కింద ఏర్పాటయ్యాయని వాటిని ఫెడిగించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (ఇం. కాం.) వాదించారు. వీటిని అక్రమంగా కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు.

ఇందుల అక్రమమేమీ లేదని వీటి కొనసాగింపు సమీక చేయవలసివుందని శ్రీ రాజారామ్ పేర్కొన్నారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు :—ఆరని మంటలు—దీపక్, శేష్ కుమార్, రాజేశ్వర్. నిజం—కమల్, రామ్. బడాయి బసవయ్య—బసంత్, మీరా, అప్పుర, శ్రీదేవి, మినర్వా. నే నిన్ను మరువలేను— సాగర్, నోబుల్, మనోహర్. బోటు కాటుక—బ్రజాజీ శంకరాభరణం—రాయల్. కొత్త పేట రవళి— శాంతి, అంజలి. చండీప్రియం— వెంకటేశ్, చిత్రాణి. వెంకటేశ్వర వ్రత మహాత్మ్యం—కాకుల్, సర్కస్ రాముడు — సుదర్శన్ 70, అలంకార్. సుఖలక్ష్మి — సంధ్య 70. అంజంతా. ఏడంతస్తుల మేడ—సుదర్శన్ 35. భక్తకన్నప్ప డు—విజయలక్ష్మి. గోరింటాకు—పర్వతి. కైగర్—జగత్. పేటగాడు—సవిత. దగాకోరులు—సెలెక్.

హిందీ : ముకాబులా—విక్రాంతి, తాజ్. స్కూల్‌మాస్టర్—నిరంజ, ఆశా, అంబ, శోభన. బ్లాక్‌కిత్—రిగల్, సుభాష్. పడోసన్—కల్పన. జిద్ —మిని పాలెస్. ఆలియా —ఎ—ఇస్లామ్ —రవత్. అనంద్— డ్రీంలాండ్. వౌద్యోకాదాంద్— లత. కోహినూర్— ఎల్డ్రాడో. మజబూర్— జమ్బుడ్. ఏక్‌పూల్ దో మాలి —అశోక్. సర్‌గమ్— సర్‌రంగ్, ప్రకాంత్. సూరీ—వకాడ్. లోక్ పరలోక్— రామ కృష్ణ 35. సుహాగ్— తారకరామా. దో అపర్ దో పాంచ్ —దిల్‌షాద్, మంజు. నౌకర్— రామకృష్ణ 70. దిల్‌కాహిరా — సత్య. బంజర్—పంగం, సుధా.

ఇంగ్లీషు— అడ్ అండ్ ఈవెంట్స్— స్పారింగ్. ది స్కార్లెట్ బుక్ సీర్— పెజాది బులెట్ ట్రయాంగిల్— లిబర్. బిస్ అండ్ లెడ్ జై— టివోలి. ది షిపర్ రేజీ— రైట్ పాపుల్. కో జ ఎన్‌కౌంటర్స్— శ్రీనివాస35. కాలిఫోర్నియా బ్యూట్— సంగీత్.

ఉదయం సినిమాలు

తెలుగు : యుగపురుషుడు— సంగం శే నిన్ను మరువలేను— శోభన. నిజం —సుదర్శన్ 70, సుఖలక్ష్మి — సంధ్య 70, అంజంతా. ఏడంతస్తుల మేడ—సుదర్శన్ 35. భక్తకన్నప్పడు—విజయలక్ష్మి. గోరింటాకు—పర్వతి. కైగర్—జగత్. పేటగాడు—సవిత. దగాకోరులు—సెలెక్.

హిందీ : ముకాబులా—విక్రాంతి, తాజ్. స్కూల్‌మాస్టర్—నిరంజ, ఆశా, అంబ, శోభన. బ్లాక్‌కిత్—రిగల్, సుభాష్. పడోసన్—కల్పన. జిద్ —మిని పాలెస్. ఆలియా —ఎ—ఇస్లామ్ —రవత్. అనంద్— డ్రీంలాండ్. వౌద్యోకాదాంద్— లత. కోహినూర్— ఎల్డ్రాడో. మజబూర్— జమ్బుడ్. ఏక్‌పూల్ దో మాలి —అశోక్. సర్‌గమ్— సర్‌రంగ్, ప్రకాంత్. సూరీ—వకాడ్. లోక్ పరలోక్— రామ కృష్ణ 35. సుహాగ్— తారకరామా. దో అపర్ దో పాంచ్ —దిల్‌షాద్, మంజు. నౌకర్— రామకృష్ణ 70. దిల్‌కాహిరా — సత్య. బంజర్—పంగం, సుధా.

ఇంగ్లీషు— అడ్ అండ్ ఈవెంట్స్— స్పారింగ్. ది స్కార్లెట్ బుక్ సీర్— పెజాది బులెట్ ట్రయాంగిల్— లిబర్. బిస్ అండ్ లెడ్ జై— టివోలి. ది షిపర్ రేజీ— రైట్ పాపుల్. కో జ ఎన్‌కౌంటర్స్— శ్రీనివాస35. కాలిఫోర్నియా బ్యూట్— సంగీత్.

దరోగ్ ప్రసాద్‌రాయ్ ఇం. కాం. లో చేరిక

న్యూఢిల్లీ, మార్చి 19

బీహార్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ దరోగ్ ప్రసాద్‌రాయ్, మాజీ మంత్రి శ్రీ భీష్మప్రసాద్ యాదవ్‌లు వారి వర్గీయులతో సహా ఇందిరా కాంగ్రెస్(ఐ)లో చేరుకున్నారు.

డైరీలు, లెటర్ హెడ్స్‌పై శాసన సభ్యుని ఫిర్యాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 19: శాసన సభ్యులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న డైరీలు లెటర్‌హెడ్స్‌పై అన్యాయం జరుగుతోందని ఇందిరా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బి. రమారావు శాసనసభలో పిర్యాదు చేశారు.

శాసనసభలో బుధవారం వ్యవసాయ సంబంధిత పద్దులపై చర్చ జరిగిన అనంతరం శ్రీ రమారావు శాసనసభ్యులకు ఇచ్చిన లెటర్‌హెడ్స్‌కు వందకు రు. 7--50 లం తీసుకొంటున్నారని ఆ కాగితాలు సుమారు సెప్టెంబరు నెలలో పంపిణీ అయ్యాయని అంటూ సభాధ్యక్షస్థానంలో వున్న ఉప భాషాపతి శ్రీ కె. ప్రభాకర రెడ్డికి ఆ కాగితాలను అందజేశారు.

శాసన సభ్యులకు ఇచ్చిన డైరీలు 10 నెలల 15 రోజులకే ఇచ్చారని ఒక నెల 15 రోజులు అలస్యంగా ఇచ్చారని శ్రీ రమారావు ఆరోపించారు.

దిగువతి చేయబడిన కాగితాలతో లెటర్‌హెడ్స్ ఇస్తున్నట్లు మంత్రి శ్రీ దాసరి అన్నారు. ముఖ్యమంత్రిలో ఎర్పించిన సదస్సు ఖర్చు తగ్గించే దేశ్యంతో డైరీలు ఆలస్యంగా ఇచ్చామని ఆయన అన్నారు.

పాత డైరీకి ఎంత ఖర్చు అయింది, కొత్త వాటికి ఎంత ఖర్చు అయిందని సూటిగా ఇందిరా కాంగ్రెస్ సభ్యుడు అడగగా పాత డైరీ ఒక్కొక్క దానికి రు. 35 లు ఖర్చు అయిందని ఇటీవలి డైరీకి రు. 10 లు అగ్గిందనీ మంత్రి వివరించారు.

అలీఘర్ విద్యార్థుల అల్లరి

లక్నో, మార్చి 19 :

విద్యార్థుల రాళ్ళ విసురుడుకు అలీఘర్‌లో సోమవారంనాడు కొందరు పోలీసు సిబ్బంది ఒక రైల్వే డ్రైవరు గాయపడినట్లు తెలుస్తున్నది.

స్థానిక సెమినరీలో నక్సలైట్‌కి అలీఘర్ విశ్వవిద్యాలయ విద్యార్థులు కొందరికి మధ్య ఆదివారంనాడు తగాదా జరిగింది. ఆ నక్సలైట్‌తో సంబంధమైన ఒక స్థానిక కళాశాల విద్యార్థికి ఈ విషయం చెప్పాడు. ఆ విద్యార్థి సోమవారం నాడు విద్యార్థుల పూర్ వేగంపుకు నాయకత్వం వహించాడు.

పోలీసులు విద్యార్థులను అటకాయించినప్పుడు రాళ్ళ విసురుడు ప్రారంభమైంది.

కాబూల్ మార్చి 19

ఆఫ్ఘనిస్తాన్‌కు 173.5 కోట్ల అమ్మకీయ (ఆఫ్ఘనిస్తాన్ కరెన్సీ) సోవియట్ యూనియన్ గ్రాంటుగా ఇచ్చింది. నిత్య వినియోగ వస్తువులు ముఖ్యంగా ఆహారధాన్యాల రూపంలో సోవియట్ యూనియన్ నుండి తమకు సహాయం అందుతుంది.

రాష్ట్రపతి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, అనంతపురం విచ్చేసిన సందర్భంగా, ఆయనకు స్వాగతం పలుకుతున్న దేవదాయశాఖ మంత్రి శ్రీ పి. వి. చౌదరి, గనులశాఖ మంత్రి శ్రీ ఎన్. ఎమ్. నిజాంఅలీ.

స్వాతంత్ర్యయోధులకుమరికొన్ని సౌకర్యాలు: ప్రధాని హామీ

న్యూఢిల్లీ మార్చి 19:

పింఛను పొందుతూ కొన్ని సౌకర్యాలు కల్పించబడని కొందరు స్వాతంత్ర్యయోధులకు కూడా వాటిని కల్పించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ లోక్‌సభకు హామీ యిచ్చారు.

స్వాతంత్ర్యయోధులు తమకు సమర్పించిన కోర్కెల పత్రాలను ప్రభుత్వము పరిశీలిస్తుందనీ దేశీయాంగమంత్రి శ్రీ జైల్ సింగ్, ప్రధాని శ్రీమతి గాంధి సభకు హామీ యిచ్చారు.

జనతా పార్టీ పాలనలో నీలిసిచేసిన పింఛనును స్వాతంత్ర్యయోధులకు పునరుద్ధరించాలని పింఛను మొత్తమును రు. 200 నుండి రు. 500 లకు పెంచాలని రు. 5 వేలు వార్షికాదాయ గరిష్ఠ పరిమితి తొలగించాలని కొన్ని తిరుగు బాటులను వెంటనే ఉపసంహరించాలని వినతిపత్రంలో కోరారు.

స్వాతంత్ర్య యోధులకు సంబంధించి అవసరమైన్నంతగా వున్న కేసుల సమీక్షించేందుకు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఎం. పి. లతో అఖిల పక్ష కమిటీని నియమించాలని ప్రొ. ఎన్. జి. రంగా చేసిన సూచనను ప్రధాని అంగీకరించారు.

నేతాజీబోస్ ఏర్పాటు చేసిన భారతీజాతీయ సైన్యంలో చేరిన వారి విషయాన్ని 1946 లో జరిగిన నావల్ రేటింగ్స్ తిరుగుబాటులో ఆయ పాల్గొన్న వారి విషయాన్ని కూడా పరిశీలించాలని శ్రీ దండావతే చేసిన సూచనను కూడా అంగీకరించారు.

పథకాలు-సమావేశాలు

శ్రీరమణ శేషాద్రం అధ్యక్షతన సీకిం దాబాద్‌ని హైదరాబాద్ బస్తీలో శ్రీ ఎం ధర్మ సాయంత్రం 6 గంటలకు శ్రీరమణమహర్షి జీవిత చరిత్రపై ఉపన్యాసం, చర్చలు చేస్తారు.

పాలేకర్ ట్రిబ్యునల్ సిఫార్సులు ఐ. ఇ. ఎస్. ఎస్. విమర్శ

న్యూఢిల్లీ మార్చి 19

పాలేకర్ ట్రిబ్యునల్ తాత్కాలికంగా చేసిన తేలు ప్రతిపాదనలను పరిహారంగా మార్కుపోతే పారిశ్రామిక అశాంతివుండవచ్చునని వ్యవసాయేతర ఆర్థిక పరిణామాలకు యిది దారితీయవచ్చునని ఇండియన్ అండ్ ఈస్టర్న్ న్యూస్‌పేపర్ సొసైటీ (ఐ. ఇ. ఎస్. ఎస్.) ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ప్రతిపాదనల పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వెలిబుచ్చుతూ వీటిని 1978 జనవరి 1 నుండి అమలు జరుపాలన్న సిఫార్సు పూర్తిగా బేసబబు అయినదనీ ఇవి సిఫార్సులు భరించే స్థోమతకు మించిన భారాన్ని వార్తాపత్రికల సంస్థలపై వేస్తుందని సొసైటీ పేర్కొన్నది.

సుప్రీంకోర్టు తీవ్రంగా విమర్శించిన కిట్ చేసిన దివేటియా తేలుసూచించిన ప్రతిపాదనలలో చాలావాటిని సిఫార్సు చేయడానికి వర్కింగ్ జర్నలిస్టులు నాన్—వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన పాలేకర్ ట్రిబ్యునల్ యిచ్చిన పూనుకున్నదని సొసైటీ పేర్కొన్నది.

వార్తాపత్రికా యూనిట్‌వారి ప్రతిపదికకు బదులు పూర్తి వార్తాపత్రికల సంస్థ ప్రాతిపదికనే ట్రిబ్యునల్ వార్తాపత్రికలను వర్గీకరించడం అవాస్తవికంగానూ వార్తాపత్రికలను ఆర్థికంగా భారమైనటిదిగానూ వున్నదని సొసైటీ విమర్శించింది.

వేతనాల నిర్ణయానికి వెనుకటి వేతన మండలులు రూపొందించిన ప్రాతిపదిక వ్యవసాయ రెండు దశాబ్దాలకుపైగా ఉద్యోగులు యజమానులు అలవాటుపడిన వ్యవసాయ ట్రిబ్యునల్ సమూలంగా మార్చివేసింది. యిత్తం రాబడికి కూడా కొత్త నిర్వచనాన్ని యిచ్చింది. ట్రిబ్యునల్ చేసిన వర్గీకరన చిన్న వార్తాపత్రిక, పెద వార్తాపత్రిక సంస్థలను సమానస్థాయిలో పెడుతుంది. ఇది పూర్తిగా జోక్‌బబు. వేతనాల నిర్ణయానికి వుద్యోగులను వర్గీకరించడంలో ఇంగ్లీషు వార్తాపత్రికలకు దేశ భాషా పత్రికలకు మధ్య గుర్తింపబడిన తేడాను ట్రిబ్యునల్ విస్మరించింది. అలేవిధంగా దిన పత్రికలకు మేగజైన్‌లకు మధ్య తేడాను కూడా విస్మరించిందన్న అభిప్రాయాన్ని సొసైటీ వెలడించింది.

ప్రాంతీయ పరిస్థితులను అదేవిధమైన ఉద్యోగులకు వచ్చే జీతభత్యాలను విస్మరించి పాలేకర్ ట్రిబ్యునల్ ప్రతిపర్గం ఉద్యోగికి ఎక్కువ రేటును వేరొకరు స్కేళను నిర్ణయించిందనీ వ్యవధి అంటూ నిర్ణయించకుండా ప్రతి ఆరు పాయింటుకు రు. 8 లు మొదలుకొని రు. 22 లు దాకా పెరియబుల్ డి. ఏ. ను ప్రతిపాదించిందనీ యిది డి. ఏ. ప్రాతిపదిక సూత్రాలకే విరుద్ధమనీ చాల సందర్భాలలో 100 శాతం కంటే ఎక్కువ పరిహారాన్ని యిస్తుందనీ సొసైటీ విమర్శించింది. మొత్తం రాబడి చాలా రేటు పెరిగినా ఆదాయాలలో లోటు పెరగలేదని ఈ విషయాన్ని కూడా ట్రిబ్యునల్ విస్మరించిందనీ వుద్యోగులను వర్గీకరించడంలను వారి విధులను నిర్వచించడంలను అనవసరమైన మార్పులు చాలా చేసిందనీ సొసైటీ పేర్కొన్నది. అన్ని కేంద్రాలలో అన్ని రకాల ఉద్యోగులకు ఇంటి అద్దె అలవెన్సు నైట్‌షిఫ్టు అలవెన్సు పరిహారపు అలవెన్సు ఎక్కువ పనిగంటల స్కేళల నిర్ణయించడం జరిగిందని యింటిపనుల వేతనాల భారము పెరుగుతుందని పేర్కొంది.

ట్రిబ్యునల్ తన ప్రతిపాదనలపై వాభ్యలను పరిశీలించి ప్రతిపాదనలను చాలవరకు మార్చుతుందని ట్రిబ్యునల్ తుది సిఫార్సులపై తమ వ్యాఖ్యలను వివేదించేందుకు వార్తాపత్రికలకు ప్రభుత్వము అవకాశము యిస్తుందనే ఆశాభావాన్ని సొసైటీ వెలడించింది.

అసెంబ్లీ నుండి ఇం. కాం. సభ్యుని వాకౌట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 19:

పద్దులపై చర్చలో పాల్గొనేందుకు అవకాశం ఇవ్వనందుకు నిరసనగా ఇందిరాకాంగ్రెస్ సభ్యుడు శ్రీ బి. రమారావు బుధవారం శాసన సభనుండి నిష్క్రమించారు.

అబ్కారీ వాణిజ్య పన్నుల పోలీసు పరిపాలనపంటే పద్దులపై చర్చ జరిగిన అనంతరం మంత్రులు శ్రీయుతులు కె. లక్ష్మయ్య నిజాంఅలి సమాధానమిచ్చిన అనంతరం తరువుకు చర్చలో పాల్గొనేందుకు అవకాశం ఇవ్వలేదంటూ శ్రీ రామారావు కోరారు.

చర్చ ముగిసిందనీ మంత్రుల సమాధానాల అనంతరం వివరణలు కోరవలసిందని సభాధ్యక్ష స్థానంలో వున్న ఉప సభాపతి శ్రీ కె. ప్రభాకరరెడ్డి అన్నారు.

సుమారు 10 పద్దులను ప్రతిపాదించినప్పుడు మాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకపోతే ఎలాగని శ్రీ రమారావు అడిగారు. సభలో తాము చెప్పుకొనేది చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వనందుకు నిరసనగా తాము సభనుంచి నిష్క్రమిస్తున్నామని, శ్రీ రామారావు ప్రకటిస్తూ సభనుంచి వెళ్లిపోయారు.

రాష్ట్ర బాక్సైట్ నిక్షేపాలతో అల్యూమినా ఫాక్టరీ

న్యూఢిల్లీ మార్చి 19:

ఆంధ్రప్రదేశ్‌లో లభించే బాక్సైట్ నిక్షేపాలతో ఏడాదికి ఆరు లక్షల టన్నుల ఉత్పాదక శక్తిగల అల్యూమినా కర్మాగారం నెలకొల్పడానికగల అవకాశాలపై సోవియట్ ప్రభుత్వం ఒకటే నివేదిక సమర్పించింది. ఈ సభకానికి మొత్తం రు. 500 కోటు పెట్టుబడి అవసరమవుతుంది. బారర్ అల్యూమినియం కంపెనీ నివేదికను పరిశీలిస్తున్నది.

రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలు తెలిపారు. ఈ కర్మాగారంలో ఉత్పత్తిఅయ్యే అల్యూమినాల కొంత భాగం సోవియట్ యూనియన్‌కు ఎగుమతి చేస్తారు. కర్మాగారంకోసం టవియట్ యూనియన్‌నుంచి దిగుమతి చేసుకునే యంత్రాలకు పారిసుంచి లభించే ఇతర సహాయానికి చెల్లించవలసిన మొత్తాన్ని ఇండుల చెల్లు పెట్టుకుంటారు

స్త్రీలకు మరుగుదొడ్ల నిర్మాణం: రూ 5 లక్షల కేటాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 19 :

రాష్ట్రంలోని 40 మునిసిపల్ పట్టణాల్లో (3వ గ్రేడు మునిసిపాలిటీలు) స్త్రీలకు మరుగుదొడ్ల నిర్మాణానికి రు. 5 లక్షలు శే కేటాయించినట్లు స్థానిక సమాచార శాఖ మంత్రి శ్రీ బి. సరోజినీ పుల్లారెడ్డి బుధవారం ఉదయం శాసనసభలో తెలియజేశారు.

ప్రశ్నోత్తరాల అనంతరం మంత్రి ఒక ప్రకటన చేస్తూ ఇందుకు ప్రతి నుమిసిపాలిటికి సుమారు రు. 12 500 వంతున యివ్వనున్నట్లు వెల్లడించారు. లోగడ తాము యిచ్చిన హామీకి అనుగుణంగా ఈ శే కేటాయింపు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు మరో రు. 2 కోట్లు విడుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 19:

గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సరఫరా నిమిత్తం ఇంతవరకు కోటి రూపాయలు మంజూరు చేసినట్లు రెండు మూడు రోజులలో మరో రు. 2 కోట్లు విడుదల చేయనున్నట్లు పంచాయతీరాజ్ శాఖమంత్రి శ్రీ ఎం. జగన్నాథరెడ్డి శాసనమండిళ్లో తెలిపారు.

తీవ్రమైన నీటి ఎద్దడి నివారణకారణంగా గ్రామ ప్రాంతాలకు ఆదే ట్రక్కుల ద్వారా నీటిసరఫరాకు ఉత్తర్వు లిచ్చినట్లు అయిన చెప్పారు. రకి తనీటి సరఫరా పథకాల నిమిత్తం రు. 160 కోట్లు మంజూరు చేయవలసిందిగా కేంద్రాన్ని అభ్యర్థించినట్లు ఈ సొమ్ము మంజూరు అయిన పక్షాన మసరణ్ లో నీటి కటకట తగ్గిపోయే అవకాశం ఉందని శ్రీ జగన్నాథరెడ్డి అన్నారు. అంతే కాకుండ గ్రామ ప్రజలు 50శాతం నిధులు ఇవ్వటానికి సిద్ధపడితే 50 శాతం సొమ్ముతో పంచాయతీరాజ్ నీటి సరఫరా పనులు చేపట గలదని ఆయన తెలిపారు మంచినీటి తటాకాలకోసం ఈ నెలాఖరు నాటికి రు. 50 లకలు మంజూరుచేశానని ఇలాంటి పథకాలను ఇంకా ఎక్కువ చేపట దలచినట్లు ఆయన చెప్పారు.

నగరానికి గోదావరి నీటి సరఫరా

గతంలో జంటనగరాలకు శ్రీ శైలంప్రాజెక్టు నీరు సరఫరా చేయదలచామని అయితే ప్రస్తుతం ఆ ప్రతిపాదన విరమించుకొని గోదావరినీటిని మానేరు ద్వారా సరఫరా చేయదలచినట్లు మునిసిపల్ పరిపాలనా వ్యవహారాల మంత్రి శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి చెప్పారు.

పట్టణ ప్రాంతాలకు మంచినీటి సరఫరా అన్న అంశంపై శాసన మండలి లో జరిగిన చర్చకు మంత్రి సమాధానమిచ్చారు. పట్టణ ప్రాంతాలలో పైపు లైన్లనుమరమ్మత్తు పనులను గుర్తించి ప్రతిపదికపై చేపటుడం జరుగుతుందని అన్నారు.

అంతకుముందు ఇదే అంశంపై జరిగిన చర్చల పాల్గొంటూ సముద్రంలో నీ నీటిని మంచినీటిగా మారిస్తే మంచినీటి కొరత ఉండదని శ్రీ బి యోగీమన్న సూచించారు

యిటీవలి కాలాలలో ప్రజలు మంచి నీటికోసం 5, 6 మైళ్లు నడచివెళ్లవలసి వస్తుందని అందుచేత బహిరంగ బావులను పేరాటు చేయాలని జనతా సభ్యుడు శ్రీ చల్లపతిరావు విజ్ఞప్తి చేశారు. మంచినీటిసమస్యను గట్టిగా పట్టించుకోవటం లేదని సి. పి. ఐ. సభ్యుడు శ్రీ కె. సుబ్బారావు విమర్శించారు. చీరాల తాలూకాలో 29 గ్రామాలకు 15 ఏళ్లుగా మంచినీటి సరఫరా సౌకర్యం లేదని ప్రతిపక్ష నాయకుడు శ్రీ జూపూడి యజ్ఞ నారాయణ తెలిపారు. కాల్వల ద్వారా వచ్చే నీటిని మొదట చెరువులకు విడిస్తే మంచినీటి సమస్య ఉండదని ఆయన సూచించారు. గుంతకల్లులో పని భాగ్యనగర ప్రజలు చెంచాలతో మంచినీరు త్రాగుతున్నారని సి. పి. ఎం. సభ్యుడు శ్రీ ఎం. హనుమంతరావు తెలిపారు. కల్లెందు ప్రజలు బిందె మంచినీరు రు. 10కి కొంటున్నట్లు సి. డి. ఎస్. సభ్యుడు శ్రీ ఎస్. హిమవంతరావు తెలిపారు.

—:o:—

శాసనసభ కొత్త భవనానికి శంకుస్థాపన

హైదరాబాదు, మార్చి 19

రాష్ట్ర శాసన సభకు పార్లమెంటు సెంట్రలు హలుగా పెద దిగా తీర్చి దిద్దాలని ప్రభుత్వం యోచిస్తున్నది.

ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేటి సాయంత్రం ప్రస్తుత శాసనసభ ఆవరణల కొత్త భవనానికి శంకుస్థాపన చేశారు

పంటి నొసిల్ నిన్న ఉస్మానియా ఆసుపత్రిలో చేరిన ముఖ్యమంత్రి ఈరోజు సాయంత్రం డిశ్చార్జి చేయబడారు. ఆయన ఆసుపత్రి నుంచి నేరుగా కార్యాలయం శాసనసభ వద కువచ్చారు

సభాపతి శ్రీ దివి కొండయ్య చౌదరి అధ్యక్షత వహిస్తూ, ప్రస్తుత శాసన సభ భవనం అన్నివిధాలా అసౌకర్యంగా ఉందని, చేరే భవనం నిర్మించాలని శాసన సభ్యులు చేసిన సూచనలను ముఖ్యమంత్రి వెంటనే ఆమోదించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

శాసనసభ్యుడు అధ్యక్షుడు శ్రీ ఎం. షాసిర్ షా కూడా మాట్లాడారు.

శాసన సభ కార్యదర్శి శ్రీ ఎ. సదాశివ రెడ్డి వందన సమర్పణ చేశారు. (పా. వ.)

అంధులపై చండీఘర్‌లో కూడాపోలీసుల అత్యాచారం

చండీఘడ్, మార్చి 19:

ఢిల్లీలో అంధులపై పోలీసుల లాఠీదాడి జరిగి నందుకు చండీఘడ్‌లో అంధులపూరేగింపు జరుపబోతే అక్కడా పోలీసులు వారిపట్ల దాదాపు అంతే సమభావాని వ్యక్తం చేశారు.

పౌర సంఘర్షణ సమితి వారిపూరేగింపును ఆతిథ్యం ఇచ్చే నిమిత్తం 17 సెక్షన్ పోలీసు ఏరాటు చేశారు. 30—40 మంది అంధులు పూరేగింపులో పాల్గొన్నారు పోలీసులు చాలా ఓపిక ఇవ్వకుండా మొరటుగా వ్యవహరించారని వెలుకుంటూ వానుల్లో పోలీసులు అంధులను కొట్టి బలవంతాన వానుల్లో ఎక్కించారని కొందరు రని కుమ్మారని కొందరు ఇందువల్ల గాయాలు అయినట్లు గాయపడ్డారని ధరమ్‌పాల్‌చెప్పారు. పడ్డ సమితి నాయకులు శ్రీ ప్యారా ధరమ్‌పాల్ ఈ పూరేగింపులో పాల్గొన్న మరి ఇండర్‌రాం కష్టాలు చెప్పారు.

అంధులలో ఒకరు. తనికి కడుపులోనొప్పి రాగా ఆస్పత్రిలో చేర్చారు.

హర్యానాముఖ్యమంత్రి శ్రీ భజన్‌లాల్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు సెక్రటేరియట్‌కు బయలుదేరగా మధ్యలో పోలీసులు అడ్డుకొని అతిథ్యం ఇచ్చే నిమిత్తం 17 సెక్షన్ పోలీసు సేవనుకు తీసుకు వెళ్ళి కనీసం మంచినీళ్ళు కూడా ఇవ్వకుండా 3 గంటలు వుంచారట. పోలీసులు చాలా బాధ పెట్టారని అంధులు తెలిపారు. పోలీసులు అంధులను కొట్టి వానుల్లో ఎక్కించారని కొందరు రని కుమ్మారని కొందరు ఇందువల్ల గాయాలు అయినట్లు గాయపడ్డారని ధరమ్‌పాల్‌చెప్పారు. పడ్డ సమితి నాయకులు శ్రీ ప్యారా ధరమ్‌పాల్ ఈ పూరేగింపులో పాల్గొన్న మరి ఇండర్‌రాం కష్టాలు చెప్పారు.

గోగునార క్రయానికి అదనంగా రు. 4 కోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 19:

రాష్ట్రంలో గోగునార కొనుగోలుకు రిజర్వు బంకు జూట్ కార్పొరేషన్ వారు అదనంగా నాలుగు కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ యుడ్లపాటి వెంకట్రావు బుధవారం ఉదయం శాసనసభలో తెలియజేశారు.

ప్రశ్నోత్తరాల అనంతరం మంత్రి ఒక ప్రకటన చేస్తూ గోగునారను రైతుల నుండి మద్దతు ధరకు కొనుగోలు చేయుటలేదిగా జూట్ కార్పొరేషన్ వారు విజయనగరంలోని తమ ప్రాంతీయ కార్యాలయానికి ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలియచేశారు.

శాసనసభ్యులు శ్రీయుతులు ఎం. బి. పరాంకుశం వి. నరసింహారావు వి. శోభనాద్రీశ్వరరావు సి. అశోక్ గజపతిరాజు బి. వెంకటేశ్వరశర్మ భూటం శ్రీరామమూర్తి ప్రభృతులు లోగడ సభలో గోగునార సమస్యను లేవదీశారని తదనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నదని మంత్రి వివరించారు. గోగునారను జూట్ కార్పొరేషన్ కొనుగోలు చేసేట్లు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తుందని మంత్రి అన్నారు. తత్ఫలితంగా రిజర్వు బాంకు వారు జూట్ కార్పొరేషన్‌కు అదనంగా నాలుగు కోట్లరూపాయలు విడుదల చేశారని శ్రీ వెంట్రావు తెల్పారు.

విజయనగరంలో జూట్ కార్పొరేషన్ ప్రాంతీయ కార్యాలయంవారు వెంటనే రైతుల వద్ద గోగునార నిల్వల కొనుగోలుకు చర్యలు గైకొనగలరని మంత్రి పేర్కొన్నారు. ఇనుము పండించేరైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయబడతాయని ఆయన అన్నారు. మద్దతు ధర ప్రకారం కొనుగోళ్లు ఈనెల ఐదు వరకు మాత్రమే కొనసాగుతాయని ఆయన వెల్లడించారు.

జనరల్ జియా సహచరుని రాజీనామా

న్యూఢిల్లీ మార్చి 19 :

పాకిస్తాన్ సైనిక పాలకుడు జనరల్ మహమ్మద్ జియా ఉల్ హక్ సన్నిహిత సహచరుడు లెఫ్టినెంట్ జనరల్ సైద్

రేపే విడుదల!

వచ్చిరుకేంద్రములలో ఉదయంఆటతో ప్రారంభం

విజయవాడ	....	అన్నపూర్ణ ఎ.సి థియేటర్
విజయవాడ	....	వెంకటేశ్వర ఎ.సి థియేటర్
గుంటూరు	....	శ్రీ విజయ టాకీస్
గుంటూరు	....	శ్రీ విజయలక్ష్మి టాకీస్
విశాఖపట్నం	....	శ్రీ వెంకటేశ్వర థియేటర్
విశాఖపట్నం	....	థియేటర్ శ్రీకన్య
కాకినాడ	....	శ్రీ వెంకటేశ్వర టాకీస్
కాకినాడ	....	శ్రీ దేవి (ఎ. సి.)
రాజమం[illegible]	....	చంద్రిక థియేటర్
రాజమ[illegible]	....	అశోక్ మహల్
నె లూ[illegible]	....	శ్రీనివాస సినీ థియేటర్
నె లూ[illegible]	....	రాధా థియేటర్
ఏ లూ[illegible]	....	శ్రీ కల్యాణ థియేటర్
తె నా[illegible]	....	వీనస్ పిక్చర్ ప్యాలెస్
తె నా లి	....	రాజ్యం పిక్చర్ ప్యాలెస్
పీఠపురం	....	శ్రీ లక్ష్మి టాకీస్
విజయనగరం	....	మినర్వా టాకీస్
విజయనగరం	....	లక్ష్మి నరస్వతి టాకీస్
తణుకు	....	శ్రీ వెంకట్రామయ్య టాకీస్
గుడివాడ	....	బాక్కర్ టాకీస్
మచిలీపట్నం	....	శ్రీ వెంకటేశ్వర టాకీస్
అనకాపల్లి	....	రామకృష్ణ పిక్చర్ ప్యాలెస్
శ్రీకాకుళం	....	శ్రీ సీతారామా టాకీస్
ఒంగోలు	....	రత్న మహల్ డీలక్స్ థియేటర్
తాడేపల్లి గూడెం	....	కృష్ణ బాలాజి టాకీస్
అమలాపురం	....	వెంకటేశ్వర టాకీస్
చీరాల	....	భవానీ థియేటర్
నిడదవోలు	....	రామకృష్ణ టాకీస్

★ ★ ★

హైదరాబాద్	....	వంగం థియేటర్ ఎ.సి
హైదరాబాద్	....	మీరా సినిమా ఎ.సి.
హైదరాబాద్	....	శీష్ మహల్
సికిందరాబాదు	....	అంజలి థియేటర్
వరంగల్	....	దుర్గా కళామందిర్
ఖమ్మం	....	కిన్నెరసాని థియేటర్

★ ★ ★

అనంతపూర్	....	నీలం థియేటర్
అనంతపూర్	....	గౌరి సినీ కాంప్లెక్స్
కర్నూలు	....	నవరంగ్ టాకీస్
కడప	....	రహమతీయ పిక్చర్ ప్యాలెస్
కడప	....	అప్సరా పిక్చర్ ప్యాలెస్
బళ్ళారి	....	రాయల్ టాకీస్
నంద్యాల	....	నేషనల్ టాకీస్
నంద్యాల	....	బిలీల్ పిక్చర్ ప్యాలెస్
కదిరి	....	వంగం థియేటర్
తిరుపతి	....	శ్రీ వెంకటేశ్వర టాకీస్
చిత్తూరు	....	శ్రీ ప్రతాప్ టాకీస్
మదనపల్లి	....	మధుసూధన టాకీస్

ఖమ్మం, ప్రకాశం జిల్లాల్లో రైతు శిక్షణా కేంద్రాలు

హైదరాబాద్, మార్చి 19: 1980—81 సంవత్సరంలో ఖమ్మం, ప్రకాశం జిల్లాలలో రూ. 5 లక్షల—వ్యయంతో వరలో రెండు రైతు శిక్షణా కేంద్రాలను నెలకొలుపుటకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో వున్న పదమూడు శిక్షణా కేంద్రాలలోనూ, రైతులకు, రైతు స్త్రీలకు, బలహీన వర్గాలలోని రైతు కుటుంబాలకు చెందిన యువజనులకు శిక్షణ యివ్వబడుతోంది. వ్యవసాయ రంగంలో పర్వతాకారంగా పెరిగిన పెట్టుబడి, విస్తరణ పద్ధతులు, రైతు శిక్షణ తెండు ప్రధానమైనవి. కొత్త పద్ధతుల ద్వారా పంటలు పండించడం, పశుపోషణ లోనూ, గ్రామీణ రైతాంగంపై పథకాలు పంచి ప్రభావం చూపాయి. పప్పుశారు రైతుల అభివృద్ధి, పశువు, పశుక్షేత్ర వ్యవసాయ పథకం, డి.సి.డి.పి.: ఐ. ఎస్. డి. సి, మొదలైన పథకాల ద్వారా అత్యధిక ప్రయోజనం పొందాలనుకుంటే ప్రణాళికా కాలంలో ఈ శిక్షణా పథకాలను అన్ని జిల్లాలకు వ్యాప్తి జేయాలి.

ఈ లక్ష్యంతోనే 79—80లో ప్రభుత్వం రూ. 4.50 లక్షలతో శ్రీకాకుళం, నిజామాబాద్‌లలో రెండు రైతు శిక్షణా కేంద్రాలను ప్రారంభించింది. ఒక్కొక్క కేంద్రాన్ని ఒక వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నేతృత్వంలో సిల్కురు అసిస్టెంట్ డైరెక్టర్లు, యితర సాంకేతిక, కార్యనిర్వాహక సిబ్బంది నిర్వహిస్తుంటారు. 1982—83కల్లా రాష్ట్రంలోని 23 జిల్లాలలోనూ యిటువంటి శిక్షణా కేంద్రాలు ప్రారంభించబడుతాయి.

పాలిఫాక్టరీ ప్రజలకు అంకితం

ప్రొద్దుటూరు, మార్చి 19: ప్రొద్దుటూరులో రాష్ట్ర ప్రభుత్వమూ, పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థ సంయుక్తంగానేడు కొత్తగా నెలకొల్పుతున్న పాలిఫాక్టరీ ప్రజలకు రాష్ట్ర మంత్రి శ్రీ సీఎం సంజీవరెడ్డి అంకితం చేశారు.

ఈ సందర్భంగా ప్రసంగిస్తూ తొలుత పాడిరైతులు, అక్షరం నిల్వ దారులు, అన్నదాతలు అరిచేవారికి కలిగిన కష్టాలు తీరుకోవాలని అయిన సూచించారు.

ప్రజలకు నిత్యావసర వస్తువులు మలభంగా దొరికేటు చూడాలని అయినకోరారు. ఇందుకు సేవాపరాయణులైన అధికారులు, నాయకులు, మంత్రులు పుండటం అవసరమన్నారు.

రాయలసీమ రైతుల ఇబ్బందులగురించి ప్రస్తావించి, కృష్ణా జలాలను ఈప్రాంతానికి మళ్ళించవలసిన అవసరం ఎంతయినా వున్నదన్నారు.

సహకార మంత్రి శ్రీ ఎన్. అమరనాథరెడ్డి అధ్యక్షత వహించారు. పాడిపరిశ్రమాభివృద్ధి శాఖమంత్రి శ్రీ బి. రాందేవ్ ఫాకరీపై నివేదికను సమర్పించారు.

జిల్లాలో 14 వేల గుడిసెల నిర్మాణం

కర్నూలు మార్చి 19: జిల్లాలో ఈ ఏడాదిలోగా 14 842 గుడిసెలు నిర్మించ బడుతాయని కలెక్టరు శ్రీ సి. కమలేశ్వరరావు ఇక్కడ విలేకరులకు చెప్పారు. జిల్లాలో 10 వేల గుడిసెలు కట్టాలని లక్ష్యమని అయితే ఈ లక్ష్యాన్ని మించి గుడిసెలు నిర్మించ బడుతాయి అయిన తెలిపారు. 739 కాలనీలలో ఈ గుడిసెలు నిర్మించ బడుతాయని వీటిలో 470 కాలనీలు పెద్దవాళ్ళు కులాలు—45 కాలనీలు గిరిజనులకు మిగతావి బలహీన వర్గాలకు నిర్మించ బడుతాయన్నారు. రోడ్లు వేసేందుకు మంచినీటి సరఫరాకు గాను రు. 10.42 లక్షలు సంజూరయిందని అయిన చెప్పారు.

ఈ ఏడాది బలహీన వర్గాలు హరిజనులకు 58 వేలపాటు పంపిణీ చేయడం జరిగిందని దశలవారీగా గుడిసెలు నిర్మించ బడుతాయని అయిన తెలిపారు. ఈ ఏడాది ఒక్క మాదిరిగా 5వేల ఇళ్లు నిర్మించ బడుతాయని అయిన చెప్పారు.

అభ్యుదయ సాధనిక పాటశాలలను గురించి ప్రస్తావిస్తూ పాటశాలలకు భవనాలతో పంటగది తదితర సౌకర్యాలు కలిగించేందుకు జిల్లాకు రు. 2 లక్షలు మంజూరు అయిందని శ్రీ కమలేశ్వరరావు తెలియ జేశారు.

సిద్ధిపేట అనుపత్రి అనుబంధభవనానికి శంకుస్థాపన

సిద్ధిపేట మార్చి 19: వైద్య ఆరోగ్య శాఖమంత్రి శ్రీ ఎ. మదన్ మోహన్ సిద్ధిపేటలోని అనుపత్రిలో అధనంగా 50 పడకల విస్తరణ భవన నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. వంగాయంతి రాజ సంస్థల అధ్యక్షులు శ్రీ బి. లింగయ్య సభా వేదికకి అధ్యక్షత వహించారు. ఈ అనుపత్రికి అవసరమైన పరికరాలను సరఫరా చేస్తామని మంత్రి హామీ యిచ్చారు.

మంత్రి శ్రీ మదన్‌మోహన్ అదేరోజు సిద్ధిపేటలో అగ్నిమాపక కేంద్రం భవనానికి కూడా శంకుస్థాపన చేశారు. సిద్ధిపేట జిల్లా సంఘం కార్మికులకు ఇతర బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు 300 ఇళ్ళ స్థలం పట్టాలను పంపిణీ చేశారు. రు. 10 వేల ఖర్చుతో నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేశారు







Printed and published for Nageswara Rao Estates Private Ltd., by Nageswara Rao at the Andhra Basheer Bagh, Hyderabad-29. Editor : S. RadhaKrishna, Phones : 36992, 35867